THE ANDHRA PATRIKA MADRAS.

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త
కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0 7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

317944

త్వరపడండి! త్వరపడండి!!
చిత్తూరుజిల్లా వ్యావసాయిక, పారిశ్రామిక వస్తు ప్రదర్శనములు శ్రీరామనవమి మహోత్సవకాలంలో 16 4 51 నుండి 25 5 51 వరకు చిత్తూరులో జరుగును "స్టాల్స్" కావలసినవారు వెంటనే తెలుపండి
అధ్యక్షులు N P వెంగళ్రావనాయుడు
కార్యదర్శులు గాదెరాజు రామమూర్తి
జిల్లాలోరు అధ్యక్షులు పి చిన్నస్వామి

Regd No M 1118 సంపుటం 38 సంచిక 6 PESODHAR SWARA RAO శుక్రవారం 6-4-1951 వెల 1 అణా

'షరతులుపెట్టి ధాన్యమిస్తే తరతరాలగా ఇండియాలో అమెరికా పైద్వేషంతప్పదు'

ఇజ్రేల్ సరిహద్దులో సిరియా సైనికుల దురాక్రమణ చర్య

7 గురు యూదు పోలీసు భటుల హతం

హైఫా, ఏప్రిల్ 4 ఉత్తర ఇజ్రేల్ సరిహద్దులో సైన్యాలు ఉపసంహరించబడిన ప్రాంతంలో కొంతభాగాన్ని సిరియన్ సైనికులు గత రాత్రి ఆక్రమించుకున్నారు ఆ సైనికుల ఆక్రమణచర్యను ప్రతిఘటించిన ఇజ్రేలీ పోలీసులలో 7 మంది హతులైనారు ఒకనికి గాయాలు తగిలినవి మరొక పోలీసును సిరియన్ సైనికులు ఖైదీగా పట్టుకున్నారు

ఆ పోరాటం జరిగిన ప్రదేశం దర్శించడానికి తెల్లరంగువేసిన టీపుకారులలో సమితి పరిశీలకులతో కలసి వెళ్ళిన ఇజ్రేలీ అధికారవర్గంపై సిరియా సైనికులు తుపాకులు కాల్చినట్లు ఇక్కడి ఇజ్రేలీ అధికారవర్గాల వారు ప్రకటించారు

ఆ తరువాత ఆ ఇజ్రేలీ అధికారులు సమితి పరిశీలకులు మిశ్రమ యుద్ధ విరమణసంధి సంఘంలోని సిరియా ప్రతినిధివరంవారిని కలుసుకుని నిహతులైన ఇజ్రేలీ పోలీసుల మృతకళేబరాలను గాయపడినవారిని, ఖయిదీగా పట్టుబడిన పోలీసును ఇజ్రేల్ అధికారులకు తిరిగి అప్పగించడానికి ఏర్పాటుచేశారు

ఈ సంఘటన గలిలీ సముద్రతీరంవద్ద జరిగింది ఇది యుద్ధ విరమణసంధికి విరుదమని ఇజ్రేల్ సైన్యప్రతినిధి ఒకరు అధిక్షేపించారు

ఆ సమయంలో రోడ్ఐసిలావద్ద సమావేశం జరుపుతున్న మిశ్రమ యుద్ధవిరమణసంఘంతన సమావేశం నిలుపుచేసి ఆ సంఘటన జరిగిన ప్రదేశాన్ని దర్శించింది ప్రస్తుతం ఆసంఘం పరిశోధన జరుపుతున్నది

టోకియో, ఏప్రిల్ 5: నేటి ఉదయం కొరియాస్వెల్తు సైన్యాలు కూడా కిరిత అక్షాంశరేఖ అధిగమించి, ఉత్తరదిశగా పురోగమిస్తున్న ఇతర సమితి బలాలను కలిసినవి

యుద్ధరంగం పొడవునా కమ్యూనిస్టు సైన్యాల ప్రతిఘటన తీవ్రతర మౌతున్నట్లు వార్తలు వస్తున్నవి

మోహన్ కుమారమంగళం విడుదల

న్యూఢిల్లీ ఏప్రిల్ 5 మద్రాసు రాష్ట్రంలో డిటెన్షన్‌లో ఉంచబడ్డ ప్రముఖ కమ్యూనిస్టు మోహన్‌కుమారమంగళాన్ని విడుదల చేయవలసిందని సుప్రీంకోర్టు నేడు ఉత్తరువు చేసింది

కుమారమంగళం మొదట అరెస్టుచేయబడ్డది బొంబాయిలో కనుక బొంబాయి పోలీసుల ఉత్తరువు ప్రకారం వ్యవహరించటానికి మద్రాసు ప్రభుత్వానికి అధికారంలేదని సుప్రీంకోర్టు స్పష్టపరచింది

కుమారమంగళం అరెస్టు, నిర్బంధాలు మొదటినుంచీ చివరకూ ఆవా ఘనీయ సంఘటనలతోనూ మద్రాసు, బొంబాయి పోలీసులు దురుద్దేశంతో జరిపిన చర్యలతోనూ నిండి ఉన్నవని న్యాయాధిపతులలో కొందరు విచారణ సమయంలో వ్యాఖ్యానించారు

తీర్పు చెప్పగానే కుమారమంగళంగారు భార్యతోకలిసి బయటికి వెళ్లిపోయినారు ఆయన సుప్రీంకోర్టుకు పెట్టుకున్న హేబియస్ కార్పస్ దరఖాస్తు మీద తీర్పు చెప్పబడ్డది

కుమారమంగళంగారి తరఫున ఎం కె నంబియార్, మద్రాసు ప్రభుత్వం తరఫున వి కె తిరువెంగళాచారిగార్లు వాదించారు

కాంగ్రెస్ కు ట్రూమన్ ప్రభుత్వ హెచ్చరిక

'ఆసియాలో అమెరికా ప్రతిష్ఠకే దెబ్బ'

న్యూయార్కు ఏప్రిల్ 4 అమెరికాకు అత్యవసరమైన ముడి సరకుల ఎగుమతిపై నిషేధాన్ని ఇండియా తొలగించే షరతుపై ఇండియాకు ఆహారధాన్యాలు సరఫరాచేయడంవల్ల "శాశ్వతంగా ఇండియా ద్వేషాన్ని సముపార్జించుకొనడం అవుతుం"దని కాంగ్రెసును హెచ్చరిస్తూ విదేశాంగ శాఖ గత రాత్రి ఒక ప్రకటన చేసింది

ఈ సందర్భంలో విదేశాంగశాఖ విడుదల చేసిన వివరణలో ఇంకా ఇలాఉన్నది:—
"ఎంతటి కష్ట నష్టాలకు అయినా గురికావడానికి భారతప్రభుత్వం అంగీకరిస్తుంది కానీ ముడిసరకుల ఎగుమతిపై విధించిన నిషేధాన్ని నిర్బంధంగా తొలగించడానికి మాత్రం ఇండియా అంగీకరించదు"

ఇట్టి షరతును మనం విధిస్తే ఇండియాలోనే కాక ఆసియాలో అంతటా మరికొన్ని తరాలవరకు అమెరికాకు ఎట్టి ప్రతిష్ఠ కానీ ఉండదు"

"ఇండియాకోసిన ఆహారధాన్యాల ఖరీదు 19 కోట్ల డాలర్లని అంచనా వేయడమైనది యూరపు పునరుద్ధరణకు వేలకొలది కోట్ల డాలర్లు ఖర్చుచేసిన అమెరికా ఈ స్వల్ప వ్యయానికి చెమకొడుతుందేమో తెలుసుకోవడానికి ఆసియా వారు అందరూ నిరీక్షిస్తున్నారు"

"అమెరికాకు అత్యావశ్యకమైన ఇండియా స్నేహం మిలువ అధికం"

ప్రభుత్వంవారి విద్యుచ్ఛక్తి స్కీములందు పెట్టుబడిపై నూటికి రూ 7 లాభం వస్తుందని పట్టిక వర్క్స్ మంత్రి భక్త వత్సలం గారు తెలిపారు

ధాన్యం కంట్రోల్

—(o)—

ప్రాథమిక హక్కులకు విరుద్ధమని ఎటిషన్లు

కలకత్తా ఏప్రిల్ 4: పశ్చిమ బెంగాలు ప్రభుత్వం జారీచేసిన ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తరువు, ధాన్యాన్ని వశపరచుకొనటంలో అమలరిస్తున్న విధానాలూ భారత రాజ్యాంగంలో చెప్పబడ్డ ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉన్నవని నేడు కలకత్తా హైకోర్టుకి అనేక దరఖాస్తులు వచ్చినవి జస్టిస్ దాస్ పీటమీద ప్రభుత్వాన్ని సంజాయిషీ కోరారు

కొరియా యుద్ధ విరమణ సమస్య

ఆసియారాజ్యాల పునరాలోచన

న్యూయార్కు, ఏప్రిల్ 5: కొరియా యుద్ధవిరమణకై ఐక్యరాజ్య సమితి అసెంబ్లీయందు 14 ఆసియా రాజ్యాలవారు ప్రయత్నం చేసి విఫలులైయుండిరి ఇదివరలో ఐక్యరాజ్యసమితి ప్రతినిధులతో మాట్లాడుటకై కమ్యూనిస్టు చైనాప్రభుత్వ ప్రతినిధియగు వూసీ చూ వాను గాక అమెరికాకు విచ్చేసియుండిరి వూసీ చూవాను అమెరికాకు వచ్చినప్పుడు సమితియందలి భారత ప్రతినిధియగు బి యన్ రావుగారి నాయకత్వమున 18 ఆసియా రాజ్యాల ప్రతినిధులు సమావేశమై యుండిరి ఇప్పుడు తిరిగి యీ ఆసియా రాజ్యాల ప్రతినిధులకు ఆహ్వానము పంపబడెను వీరందరు తిరిగి బి యన్ రావుగారి మకాముపందు సమావేశమై భూరప్రాచ్య వ్యవహార పరిస్థితుల నన్నిటిని పునః పరిశీలన చేసెదరు

"88 వ అక్షరేఖను మాసేసలు దాటిపోవుట మా సంకల్పము కాదు' అని ఉత్తరకొరియా ప్రభుత్వమున్నూ కమ్యూనిస్టుచైనాప్రభుత్వమున్నూ, ఒక ప్రకటన చేయవలెనని ఆ రెండు ప్రభుత్వములకు పై జెప్పిన ఆసియా రాజ్యాలు ఒక విజ్ఞాపన చేసెను

ప్లాట్‌ఫారం టికెట్లవెల

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 రైల్వేప్లాట్‌ఫారం టికెట్లవెల నిలువను రెండణాల నుండి అణాకు తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రైల్వే స్టేట్ మంత్రి పార్లమెంటులో ప్రకటించారు

కాంగ్రెస్ వాదుల ఐక్యత

కార్యవర్గ చర్చలలో ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఏప్రిలు 4 ఏప్రిలు 7 వ తేదీనాడు కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనప్పుడు వచ్చే ఎన్నికలలో పాల్గొనేందుకు వీలుగా కాంగ్రెసు వ్యవస్థలో ఏర్పడివున్న అంతః కలహాలను సమయజేసి దాన్ని బలపరచడాన్నిగూర్చి ముఖ్యంగా చర్చలుజరపగలరని తెలుస్తున్నది

ఈ కార్యవర్గ సమావేశానికి కార్యవర్గ సభ్యులుగాక 14 మంది శాశ్వతులేగాక ఇంకా చాలామంది శాశ్వతులు ఆహూతులైనారని వారంతా ఈ చర్చల్లో పాల్గొనవలసిరని తెలుస్తున్నది ఆహూతులైన వారిలో శ్రీ శంకర్ రావ్ దేవ్, శ్రీ హరికృష్ణ మెహతాబ్ శ్రీ విశ్వనాథదాస్, డా॥ బి సి రాయ్ శ్రీ గోపీచంద్ భార్గవా, శ్రీ డి పి మిశ్రా శ్రీ కృష్ణమేనన్ శ్రీ ఎస్ నిజలింగప్ప డా॥ పట్టాభి సీతారామయ్య శ్రీ అనుగ్రహ నారాయణసిన్హా శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ సులజారీలాల్ నందా శ్రీ బ్రిజ్ లాల్ బియానీ, శ్రీ కె వి గుప్తా గార్లు ప్రముఖులుగా కన్పిస్తున్నారు

పోతే ఇక ఈచర్చలు వాకిట్లో అంతా ఏకగ్రీవంగా ఆమోదించిన నెహ్రూ తీర్మానం (ఐక్యతా తీర్మానం) ఆధారంగా కొనసాగుతాయని తెలుస్తున్నది ఈ తీర్మానాన్ని అనుసరించి పండిటు నెహ్రూ డెమొక్రాటిక్ శ్రేణుల స్థాపకులు కృష్ణమేనోను పశ్చిమ బెంగాలు శ్రేణుల శాయకులు డా॥ బి సి ఘోష్‌తోను జరిపిన రాయబార వైఖరిని కార్యవర్గానికి నివేదించడమేగాక ఈ ఐక్యతకోసం తాను చేసిన కృషిని ఆ కృషి ఫలితాలను కార్యవర్గానికి నివేదించి గలరనిఅనుకుంటున్నారు అదే విధంగా కాంగ్రెసు అధ్యక్షులు తాండ శ్రీ కృష్ణమేనితో ఈ సందర్భమై జరిపిన సమాలోచనలనుగూర్చి గూడా వివరించవచ్చునను కుంటున్నారు

ఇది ఇట్లావుండగా శ్రీ కృష్ణమేనీ తన స్వస్థలం టుప్రాంతీయ కార్యాలయములపట్టణమధ్య ఒక సర్కులరు పంపించారు కాంగ్రెస్ ఐక్యతా తీర్మానాన్ని చూచిగాని, ఆ తీర్మానాన్ని పురస్కరించుకుని జరిగే సమాలోచనలను చూచిగాని, తమ కార్యక్రమాన్ని అమలు జరపడంలో శ్రేణులు కార్యకర్తలు ఆల సభావం వహించడం పనికిరాదని ఆయన అందులో ఒక హెచ్చరిక చేసి పున్నారు ఐక్యతాసమాలోచనలను ఎట్లాగన్నా కొనసాగనీయడం కాంగ్రెసుకు, దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రబుద్ధమైన మార్గాన్ని అనుసరించ తలపెనిన అవసరం కన్పిస్తూనేవుంది అని శ్రీ కృష్ణమేనీ ఈ సర్కులరులో ఉద్ఘాటించారు

కార్యవర్గం ఈసమావేశంలో ఈ ఒక్క విషయాన్నిగూర్చే గాక ఏ ఐ సి సి సమావేశం జరపడాన్ని గూర్చి ఎన్నికల ప్రణాళికను తయారుచేయడాన్ని గూర్చి

(2 వ పేజీ చూడుడు)

కొరియా యుద్ధంపై స్టాలిన్‌తో మావ్ చర్చ

పారిస్, ఏప్రిల్ 4 ప్రస్తుతం మాస్కోలో ఉన్న కమ్యూనిస్టుచైనా అధ్యక్షుడు మావ్‌సేటుంగు కొరియా యుద్ధంపై చర్చించే నిమిత్తం గతరాత్రి మార్షల్ స్టాలిన్‌తో రహస్యమన్న ఇక్కడి వైపు అభిజ్ఞ వర్గాలవారు ప్రకటించారు

ప్రపంచ యుద్ధానికి నాంది

మంచూరియాలో పెద్దపెట్టున సైనిక సమీకరణపై అమెరికా ప్రజాప్రతినిధుల సభాధ్యక్షుని హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 4 "మంచూరియాలో పెద్దఎత్తున సైన్యాల సమీకరణ జరుగుతున్నది వాటిలో కమ్యూనిస్టు చైనా సైన్యాలే కాక, ఇతర సైన్యాలు కూడా ఉన్నవి", అని అమెరికా ప్రజాప్రతినిధుల సభ అధ్యక్షుడు శామ్ రేబర్న్ నేడు ప్రకటించారు

కొరియాలోని ప్రస్తుత యుద్ధపరిస్థితిపై కాంగ్రెసులోని డెమొక్రాట్ సభ్యులు వైట్‌హౌస్‌లో చర్చించిన తరువాత ప్రతినిధుల సభలో ప్రసంగిస్తు ఆయన ఇంకా ఇలా హెచ్చరించారు

"ప్రస్తుతం అమెరికా ఎదుర్కొంటున్న మహా విపత్కరమైన పరిస్థితి తృతీయ ప్రపంచ సంగ్రామానికి నాందికావచ్చు"

మధ్యప్రాచ్య రాజ్యాలలో పెట్రోల్ సౌకర్యాలు

లండన్ ఏప్రిల్ 4 మధ్యప్రాచ్యంలోని నూనె సౌకర్యాల విషయంలో అనుసరిస్తున్న విధానంపై అమెరికా ప్రభుత్వంతో బ్రిటన్ సంప్రతింపులు జరుపుతున్నట్లు విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిస్ ఈ రోజు పార్లమెంటు సభలో ప్రకటించారు

పర్షియా, ఇరాక్ దేశాలలోని నూనె పరిశ్రమలు జాతీయకరం చేసే విషయమై ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు

వాషింగ్టన్‌లో సంభాషణలు

అంగ్లో ఇరానియన్ నూనె సంస్థను జాతీయకరం చేయడానికి పర్షియా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఫలితంగా పశ్చిమరాజ్యాల నూనె సరఫరాకు ఏర్పడిన ప్రమాదంపై బ్రిటన్, అమెరికాలమధ్య సోమవారంనాడు వాషింగ్టన్‌లో సంభాషణలు ప్రారంభమాతాయని అక్కడినుండి వచ్చిన వార్తవల్ల తెలుస్తున్నది

బ్రిటన్ తరఫున అమెరికాలోని రాయబారి లివర్ ఫ్రాంక్స్ అమెరికా తరఫున మధ్యప్రాచ్య వ్యవహారాల శాఖామంత్రి జార్జిమెక్‌గీ ఆ సంభాషణలలో పాల్గొంటారు ఇందుకై ఏప్రిల్ 6న కొందరు నిపుణులు ఇక్కడినుండి వాషింగ్టన్‌కు బయలుదేరుతారట

అబ్దుల్ గఫార్ ఖాన్

లాహోరు, ఏప్రిల్ 4 ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారిని మాంట్గోమరీ జైలుశాలనుండి లాహోర్ సెంట్రల్ జైలుకు తీసికొని వచ్చిరని ఆదివారమురాత్రి తాను ఆయనను జైలుశాలలో చూచానని వ్యాఖ్యానించిన పదంతులు సత్యమేకాని పాకిస్థాన్ ప్రధాని లియాకతాలీఖాన్‌గారు నేడు ఒక ఇంటర్వ్యూలో చెప్పారి

మౌలానా ఆజాద్ పర్యటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 బ్రిటన్‌లోని విద్యాసంస్థలను విద్యాబోధన విధానాన్ని పరిశీలించే నిమిత్తం భారతప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వచ్చేనెల ప్రారంభంలో బ్రిటన్ దర్శిస్తారని తెలుస్తున్నది ఇప్పటి ఏర్పాట్ల ననుసరించి మే 8 వ తేదిని ఆయన ఇండియానుండి బయలుదేరడానికి, బ్రిటన్‌లో కొలదిరోజులు గడిపిన తరువాత పారిస్‌కు వెళ్ళడానికి నిశ్చయమైనట్లు కూడా తెలుస్తున్నది పారిస్‌లో జరిగే సమితి విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంఘ సమావేశంలో మౌలానా ఆజాద్ భారతప్రతినిధివర్గ నాయకుడుగా పాల్గొంటారు.

సైబీరియాలో రష్యా ఆటంబాంబుల దాపరికం

పారిసు, ఏప్రిల్ 3 ఫ్రాన్సులోని "లిక్విగారో" అను పత్రిక రష్యాలో ఆటంబాంబులు తయారు చేయబడుతున్నవని, తత్సంబంధమైన యంత్రాలాలు రష్యాలో సైబీరియా మున్నగుచోట్ల కలవనియు, సైబీరియాలోని టోంస్కు పట్టణానికి ఆగ్నేయంగా 150 మైళ్ల దూరములో యీ ఆటంబాంబులు కాస్తోకు నదీప్రాంతములో దాచియుంచబడినవనియు చెప్పుచుంటూ అందుకు సంబంధించిన యీ క్రింది వివరములను ప్రకటించెను.

రష్యను ఆటంబాంబులను గూర్చిన అతూకీ వివరములు యీ క్రింద పేర్కొబడిన వారి ద్వారా లభించెను

(1) ఇదివరకు రష్యను సైన్యములో సేనాధిపతిగా (జూర్నలుగా) పనిచేసిన వాని పనూయడును రష్యను ప్రభుత్వము ఆయుధ పువర్తిత్రాణములకై తయారుచేసిన పంచవర్ష ప్రణాళికను అమలుపరచుటకై నియమింపబడిన డైరెక్టరు అగు అస్సిలీకా పాల్సి కోఫ్ అనువతడు యిటీవల తూర్పు జర్మనీని విడిచిపెట్టి పశ్చిమజర్మనీలో ప్రవేశించెను

ఈ ఆటంబాంబుల తయారు విషయమైన రికార్డులను అన్నింటిని అతడు తనవంట తీసికొనివచ్చెను కాని ఎన్ని ఆటంబాంబులను తయారుచేసెనో ఆ సంఖ్యనుమాత్రము తెలియజేయుటకు రికార్డులను తనవెంట తీసికొనిరాలేదు.

(2) ఆటంబాంబులను తయారుచేయుటకై రష్యాలో సైబీరియాయందు ప్రత్యేకమైన యంత్రాగారములను నిర్మించుటకై ఇటీవలవరకు 2,50 000 మంది చైనా పనివాండ్లు రష్యను ప్రభుత్వముచే నియమింపబడిరని, ఈ చైనా పనివాండ్లు పదమంచి చైనాలోని నూతనచారులు సేకరించిన అతూకీ వివరముల వల్ల తెలియుచున్నది

(3) కొరియా యుద్ధరంగములో ఆసేకకొత్తరకపు రష్యను ఆయుధములను అమెరికను సైనికులు పట్టుకొని గట్టిరి ఈ నూతనాయుధములను బట్టి మాకుగా రష్యాలోయున్న ఆయుధ పువర్తిత్రాణమును గూర్చి కొంతచిరకోట్ యిచ్చిన వివరములు నిజమని బయటపడుచున్నది

రష్యను ఆటంబాంబు ప్రస్తుతము కాలంతోట్ల కాలము ఫ్యాక్టరీలలో తయారగుచున్నది ఇవి రెండు రకములుగా ఉన్నవి యనగా (1) కాస్పోకు నదీప్రాంతములోను (2) కాకసస్ పర్వతశ్రేణి ప్రాంతములోను (3) కాస్పియను సముద్రమునకు దాటాసన్నిధిగా

(3-వ పేజీ చూడుడు)



డిస్ట్రిబ్యూటర్లు—ఆంధ్ర సీడెడ్, నైజాం పూర్తా రిలీజ్ * మైసూర్ అమృత్ పిక్చర్స్

కావలెను

భూపీడితులు 40 45 గ్యాలనులవి, మొదటతరగతి విద్య, మనిలాకా తీసివేసిన విద్య కావలెను "కెండిషండ్ ఎ ఐ పైప్స్" నుండి 8 వరకు, వేలింగ్ లనుపత్రములేకుండా కావలెను వివరములకు బాక్సు నెం 5/641/C/o ఆంధ్ర పత్రిక మద్రాసు.

ప్రకటన

తెనాలి శాలూరా మండపాడు కాపు వర్తులాలు రెడ్డి వేంకయ్య భార్య మహాలక్ష్మమ్మ అనే మారుమ్మ తెలియజేయునది శాశ్వత వేంకయ్య చెడుపనులకు అలవాటుపడి రెండవసంతానోత్సవరమునుండి నన్ను నా పిల్లలను వదలి వెళ్లి తెనాలిలో చేరమ్మ అనే మనిషిని పెళ్లాడి అక్రమ సంబంధములు చేయుచున్నట్లు తెలియుచున్నది అట్టి అక్రమ సంబంధములు ఏవియు ఏ విధముగాను చెల్లవని చెరమ మారుమనుకు బాధింపరాదని బహిరంగముగా ప్రకటన చేయుచున్నాను

రెడ్డి మహాలక్ష్మమ్మ అనే మారుమ్మ

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే.

గ్రామాలకు కాళీ పాక్సెల్-వేలిమ్సు పోలుసని

గుంటూరుకు నష్టమయి చేయబడి లోకల్ గానూ బుకింగు రైల్వేలకు త్రోగానూ బుకింగు చేయుటకు వీలైన నం 562000-99 రు "టు-పే" పార్సెల్సు రశీదు బుక్కు నుండి నం 562000 నుండి 562002 వరకు గ్రామాలకు కాళీ పార్సెల్సు రశీదుయొక్క మూడు పాయింట్సు అన్నియు కనబడుట లేదని తెలియజేయబడినది

562000 నుండి 562008 వరకు నరబల్లగల పార్సెల్సు రశీదుయొక్క మీ పారము మూడు అంగీకరింప మూడ మని ప్రజలకు బుంబుమూలముగ హెచ్చరిక చేయబడుచున్నది

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
3-4-51 మద్రాసు

కావలెను

త్రిక్రింద నుదహరించిన పోస్టులలో అప్పాయింటు చేయబడుటకుగాను వర్తమానములు కోరబడుచున్నది

(1) నెల ఒకటికి 65 రూ/లు జీతముపై డ్రాయింగ్ మెడికల్ ప్రాక్టీషనర్లుగా ఎపాయింటు చేయుటకు యల్ యస్ పి, యల్ ఎ యస్ పాస్యులయినవారు కావలెను

మెడికల్ గ్రాడ్యుయేట్లకు 90రూ/ లంతో జీతము పైడి ప్రారంభించును

(2) (a) 120 రూ-10 240 స్కేలులో రూ 120/ నెలజీతముతో శిశుసంరక్షణాలయములో హెడ్ నర్స్ కావలెను II గ్రేడుకు చెందిన క్వాలిఫైడ్ స్త్రీ మెడికల్ ఆఫీసరు కావలెను

(b) శిశుసంరక్షణాలయములోనర్సులర్ డి స్పెన్సరీలలో రూ 35-2-55-1-65 స్కేలులో పనిచేయుటకు క్వాలిఫైడ్ మంత్రసానులు కావలెను

(3) రూ 45 2 55-1-75 స్కేలులో రూ 45/- నెల జీతముపై పనిచేయుటకు మాతరల్ మెడిసినకు చెందిన క్వాలిఫైడ్ కాంపౌండర్లు కావలెను

(4) రూ 30-1-45 స్కేలులో 30 రూ/ నెల జీతముపై చేయుటకు ఇన్‌డిజినస్ మెడికల్‌కు చెందిన క్వాలిఫైడ్ కాంపౌండర్లు కావలెను

(5) తెలుగు టైపింగు పరీక్ష యోగ్యత గలిగి 45 రూ/ నెల జీతముతో పనిచేయుటకు లోకల్ డివిజన్ నందు కావలెను

(6) రూ 12 1/2 16 స్కేలులో రూ 12/ నెల జీతముపై శిశుసంరక్షణాలయములలో పనిచేయుటకు 'ఆయా'లు కావలెను

పై నిచ్చిన పరభాగ్యాలన్నియు 15 ఏప్రిల్ 1951 నందులోగా చేరవలెను కయగు పలము, యోగ్యతలు పరభాగ్యములో ప్రాయవలెను పై చెప్పిన ఉద్యోగములలో ఒక్కటన మినహాళ్లో చెప్పబడిన జాబితి తప్ప మిగిలిన జాబ్‌నన్నిటికి గవర్నమెంటు కాంట్రాక్టు చేసిన చేట్లుగల కరువుభత్యము యివ్వబడును

జి వి అప్పారావు
అధ్యక్షుడు, జిల్లాబోర్డు విశాఖపట్నం

మద్రాసు టింబర్ సేలు 1951

గిండీ, లేను కోర్టువద్ద

7-4 51 కనిపాకము

"కనకం" కక

వెస్టర్న్ ఇండియా లైఫ్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

కావలెను

మద్రాసు సిటీలోను ఇతర పోట్లను ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు కావలెను

మద్రాసు ప్రాంతి
193 మార్కెట్ రోడ్డు, మద్రాసు 2

మొత్తం వ్యాపారం: రు 16 కోట్లు
మొత్తం ఆస్తులు: రు 5 కోట్లు

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ ఫాల్గున బ॥ అమావాస్య
1951 సం॥ ఏప్రిల్ 6 శుక్రవారం
శు॥ అమావాస్య వ 4 28 రే 24-0 వర్జ్యం సా 5-41 ల 7 22 వ
శ్రీ ఖర సం॥ వైక్రమానము
శు॥ ప్రథమ ఏప్రిల్ 7 శనివారం
శ్రీ ప్రథమ సా 5-51 రేవ ఉ 6-17 వర్జ్యం సా 8-40 ల 5-58 వ తెలుగు సంవత్సరాది

ఆంధ్రపత్రిక

ఒకటేమని తొలిపరించిన పరమ
యత్రియము తన మన బుద్ధి గా
కొడుకు పరిపేయుటకి పరాయణము
పరమతత్వపరమం రెండో (మహాభారతము)

విశ్వావసు సం॥ ఫాల్గున బ॥ అమావాస్య
శుక్రవారం

విచారణ అవసరము

కాష్ట్ర కేంద్ర ప్రభుత్వములు, సాగించుచున్న అధికాహార ఉద్యమము, ఆశించిన ఫలితములను సాధించలేక పోయినదను అభిప్రాయము వ్యాపించియున్నది దీనికిని ఇవ్వబడుచున్న ధనము అసలు పనికి విని యోగపడక, ఇతర ప్రాంతాలకు మళ్లించబడుచున్నదని విమర్శలు వచ్చినవి నూతులను త్రవ్వుటకని ప్రభుత్వము ఇచ్చిన పైకము, నూతులను త్రవ్వుటకని కాక ఇతరప్రాంతాలకు ఉపయోగింపబడినది రిజర్వుబ్యాంకివారి రిపోర్టు ఆ విషయమును ధ్రువపరచినది అంతేకాక ఆ రిపోర్టు కొంత వంచలనముకూడ కలిగించినది కాష్ట్ర ప్రభుత్వములు తమ ఆదాయములో నుండి కేంద్రప్రభుత్వము ఇచ్చెడి గ్రాంటులను కలిపి కొన్నికోట్లరూపాయలు కెచ్చించుచున్నది కాని ఫలితము మాత్రము ప్రోత్సాహకరముగ కనుపడుట లేదు దీనికి వర్షాభావము అతివృష్టి, భూకంపములు మొదలైనవి కారణమనీ, లేనియెడల పంటనష్టమగుట అంతకెడీ పనినంజాయిషీ ఇచ్చిరి కాని ఈ జాదమువట్ల సమస్యకు చిక్కుట లేదు తుతు భర్మములు సక్రమముగ నుండక పోవుట ప్రతి సంవత్సరము జరుగుచునే యుండును

కాబట్టి అధికాహార ఉత్పత్తికిగాను కేంద్ర ప్రభుత్వము కాష్ట్రములకిచ్చు గ్రాంటులను వ్యయపరుచుట గురించి విచారించుట అవసరమని పార్లమెంట్‌లో డా॥ జాన్ మెథాయ్ దానుగారు తీర్మానము ప్రతిపాదించుట ఉపయుక్తముగ నున్నది గత 5 సంవత్సరములు, అధికాహారోత్పత్తి క్రింద కేంద్ర ప్రభుత్వము రు 88/- కోట్లు కెచ్చించినది ఈ సంవత్సరము రు 35 07/- కోట్లు ఇచ్చినది వచ్చే సం॥ మునకు రు 25 32/- కోట్లు ఇవ్వదలచినది ఇంతధనము కెచ్చించి నప్పటికికూడ ఆహార సమస్య అయోమయ మగుచున్నదే కాని, అభివృద్ధి చెందుట లేదు ఈ పద్ధతిని, స్వయం సమృద్ధియగుటకు పెట్టుకొనిన గడువు నాటికి అది సిద్ధించుట అనుమానమే అంతవల్ల నష్టపోవుట విశదీకరణ జరిపి, వేరు పద్ధతులను అవలంబించ వలసి యున్నదేమో తలపవలసి యున్నది

శ్రీమన్ మెథాయ్ జాన్ తీర్మాన చర్చలో విచారణ కమిటీ పైకము ఎలా వ్యయపరచినదీ తెలిసికొనుట లేదు గాక, ఆహార ఉత్పత్తి అధికమగు మార్గములను కూడ తెలియజెప్పవలెనని కూడ సభ్యులు సూచించికి కొందరు అభిప్రాయములు తెలిపిరి

ధాన్యమునకు ఎక్కువధర ఇవ్వవలసినదే ఈ సూచన అందు ప్రధానము గా నున్నది మిగిలిన ఉత్పత్తిదారులు వలెనే రైతులు కూడ తమవలెనకు ఎక్కువధరకావలెనని అనుకుంటున్నారు జాణిజ్యవంటలపొగు అధికమగుటకు దీనికి కారణము కాగలదు

రైతులు సంతృప్తిపరచుట, సంతటి ప్రజలు ధాన్యపు ధరను హెచ్చించిన దాని ప్రభావము ఇతర వస్తువుల మీద ప్రసరించకుండ నుండునా అను విషయము కూడ ఆలోచించవలసియున్నది ఉత్పత్తిదారుని సరుపాయములతో పాటు, వినియోగదారుని సరుపాయము కూడ చూడవలసియున్నది జీవితావసరముల ధర పెరిగిన ద్రవ్యోల్బణనమస్య ఇంకనూ ఎక్కువగాగలదు కేవలము ధర పెంచకమువల్లనే కాక అధికాహార ఉత్పత్తికి మరొకమార్గ మున్నదేమో చూడవలెను

"ఎంత ఖరీదు అయినా సరే దిగుమతులను చేయవలెన"ని దక్షిణ భారతీయులఅభిప్రాయమని ఆప్రాంత సభ్యులొకరు తెలిపిరి అంతేకాకపైనా రెండేండ్లలో తన ఆహారసమస్యను పరిష్కరించుకొనగల్గుటకే గాక భారత దేశమునకు ఒక మిలియను టన్నుల బియ్యమును కూడ సరఫరా చేయగలిగినపుడు భారత ప్రభుత్వమునకు అడందుకు సౌభ్యముకాదో తనకు అర్థమగుట లేదనిరి అయితే పైనా భారతదేశమునకు సమ్మయి చేయనున్న బియ్యము పాత్రవముగా మిగులు అనిగాని, పైనా ఆహార సమస్యను పరిష్కరించుకొనిన దని గాని అనుకొనుటకు వీలు లేదు పైనా లోకూడ పట్టణములందు ఆహార సమస్య కనుపడుట లేదుగాని గ్రామ ప్రాంతములందు ఆహారసమస్య క్లిష్టముగనే యున్నది అదిగాక, పైనా తన బియ్యమును ఎగుమతి చేసినగాని తనకు అత్యవసరమైన పారిశ్రామిక వస్తువులను సంపాదించుకోనజాలదు మన ప్రభుత్వము మాలును ఎగుమతి చేసినట్లే పైనా బియ్యము ఎగుమతి చేయుటకు సిద్ధపడి యుండ వచ్చును ఎగుమతి చేసినంత మాత్రమున ఆ వస్తువు స్వయం సమృద్ధికి పైగా నున్నదని అనుకొన కూడదు అయినా పైనా ప్రభుత్వము అవలంబించుచున్న విధానమును అవలంబించుటకు అంగీకరించెదరా? అది అనుమానము

ఏ ఐ సి. సి. సభ్యత్వము

రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయము ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 4: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయ కార్యదర్శి శ్రీ కె యల్ నరసింహారావు లూర్తింది ప్రకటన చేస్తున్నారు:

11-4 51 నేదీన ఆంధ్రరాష్ట్ర భవనం (విజయవాడ) లో జరిగే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో నే ఎ ఐ సి సి సభ్యులుకూడ ఎన్నుకోబడుదురని లోగడనే సభ్యులందరికీ తెలియజేయబడెను ఏ ఐ సి సి సభ్యులుగా నిలుపగోరువారు పై సమావేశములో అప్పటికప్పుడు తమ తమ నామినేషనులను అధ్యక్షులవారికి అందజేయవలయును ఏటికి ప్రత్యేకంగా నామినేషను ఫారాలు ఏమీలేవు ఈ యెన్నికలు 'సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటింగుపద్ధతి' న జరుగును

విజయవాడకు మహాశబ్దే ప్రభృతుల రాక

విజయవాడ, ఏప్రిల్ 5: ఇదివరలోకార్టు ఇంజంక్షనులవల్ల నిలిచిపోయిన ఐదు నియోజకవరములలోనూ కాష్ట్రకాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలను యిప్పుడు జరిపించేనిమిత్తం మహాశబ్దేగారు బొంబాయినుంచి లో ఉదయం యిచ్చటికి వచ్చిరి వీరితోపాటు పి యం రాజా ఆర్ కె హార్డికర్ గారలు గూడా వచ్చిరి ఈ ఐదునియోజక వర్గాలలోనూ ఎన్నికలు రేపు ప్రారంభమౌతుంది కోర్టు ఇంజంక్షన్ యింకా పెండింగులో ఉండటం చేత పాకాల నియోజకవర్గ లో యెన్నికలు జరుగవు రాజే, ధర్మపురి నుత్తినియోజక వరంఎన్నికలను, కోవ్వూరు రాజమండ్రి, సోంపేట యెన్నికలను హార్డికర్ గారలు జరిపి ఎంచెదరు

రాజమండ్రి బాబురాక నగరంలో ఏర్పాట్లు

మదరాసునకు కాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాదుగారు 6 వ తేదీన వచ్చువుడు కార్పొరేషను స్టేడియంలో జరుగు సన్మానం సందర్భమున పోలీసువారు నగరంలో బందోబస్తు రవాణా బందోబస్తు చేసిరి సా 4 గ నుండి 7 80 గ వరకు రిపనుభవనములవద్దకు పోవు లోడ్లన్నింటిపై బండ్ల రాకపోకలు నిలిపి వేయబడును ట్రాములన్నీ మెయిరీయలు హాలు రాండుళ్ళా, పెరియగుడిసీనీమా, చింతాద్రిపేటలో పెరియపెట్టు రైలుగేటులు వదనుండి వెనుకకు మరల్చబడును బస్సులు వేరుమార్గములందు ఆపమయుము వడు పడుచును

స్టేడియంలో డా॥ రాజేంద్రప్రసాదు గారి కొసంగబడు పౌరసన్మానమునకు పుర జనులంతా రావాలని కోరుచు రు 15 గ లోపుగే అంతా లోపచేరవలెనని మేయరు విన్నవించుచున్నారు

కృపలానీగారితో ప్రకాశంగారి గోష్ఠి

ఢిల్లీ, ఏప్రిలు 5 శ్రీ టి ప్రకాశంగారు విమానంమీద విన్న ఢిల్లీకి విచ్చేసిరి కాంగ్రెసు డెమొక్రటిక్కు పంటు నాయకులైన ఆచార్య జే బి కృపలానీగారిని వారియింటి వద్ద నేడుదయము కలిసికొనిరి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికాహారోత్పత్తి కృషి వైఫల్యం

ప్రత్యేక కమిటీ ఏర్పడాలని పార్లమెంటులో సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 అధికాహారోత్పత్తికై వివిధ కాష్ట్రప్రభుత్వాలూ చేస్తున్న కృషిని పరిశీలించటానికి అనధికారులతో ఒక విశారణసంఘాన్ని నియమించాలని డా॥ మథాయ్ కాన్ నేడు భారతపార్లమెంటులో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు దీనిమీద వివిధపక్షాలవారు ప్రసంగిస్తూ అధికాహారోత్పత్తికి కొనసాగించబడుతున్న పద్ధతిని తీవ్రంగా విమర్శించారు కృష్ణ చంద్రశర్మ, డా॥ సంజీవరెడ్డి మొదలగాన్లు మాట్లాడుతూ ఆహార, వ్యవసాయ మంత్రి మున్షీగారు సంస్కృతి, పారస్యశాల మీదకన్నా వ్యవసాయ ఆహారసమస్యల మీద ఎక్కువ శ్రద్ధ వహించాలని హెచ్చరించారు

కాను ప్రతిపాదించిన విచారణ సంఘాన్ని ప్రభుత్వాల అధికాహారోత్పత్తి పథకాలకే కాక, కేంద్రప్రభుత్వం ఇచ్చు గ్రాంట్లను అప్పులను కాష్ట్రప్రభుత్వాలు దేనికింగా ఖర్చుపెట్టినదో కూడా పరిశీలించాలని కూడా డా॥ మథాయ్ జాన్ గారు ప్రతిపాదించారు కడచిన 5 సం॥ ల లోపుగ 88 కోట్ల రూపాయల ఖర్చయినప్పటికీ, దేశంయిప్పటికీ ఆహారవిషయంలో స్వయం పోషకంఅయ్యేటట్లు కనిపించటంలేదని ఆయన హెచ్చరించారు

ప్రస్తుత ధాన్యనేకరణ ధరలు అధికోత్పత్తి చేయటానికి తగినప్రోత్సాహాన్ని రైతులకు ఇవ్వటంలేదని పతేశన్ ప్రసాదుగారన్నారు

పరిమితంగా ధాన్యకంట్రోలు తప్పు చేయాలి

వ్యవసాయదారులకు ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వటం కోసం కంట్రోలు తొలగించగానే, ఆహారధాన్యాల కంట్రోలును తగిలించే విషయాల్లో తొలగించాలని ఎన్ జి రంగాగారు సూచించారు

"వ్యవసాయదారులకు తమ పరిశ్రమ అసౌకర్యంతో కేకోళ, నిజాయితీగా కూడా నడిచేట్లు శ్రద్ధతీసుకోవాలి ట్రాక్టర్ల ఎక్కువ అమ్ముడుగోలు విషయంలో జరిగిన పనులు ఇప్పటికే ప్రజలకు తెలిసినవి ఇక ముందు అటువంటివి జరగటానికి అవకాశం ఉన్నది వ్యవహారాలు నిజాయితీగా జరిగితే ప్రజలకు విశ్వాసం ఉంటుంది వ్యవసాయదారులు తాము పండించిన పరకులో కొంత భాగాన్ని ఉద్యోగులు కార్మికులు అత్యవసరాలకు నిజ్జు దులకోసం కంట్రోలు ధరలకు అమ్మి, మిగిలిన దానిని మామూలు మార్కెట్లో అమ్ముకోవటానికి అవకాశం ఉండాలి

మన పదీ ప్రాతిపదికలు, తదితర నిజాయితీకార్యక్రమములకు డబ్బు పొంకేకి సహాయపడుతూ విదేశాలనుంచి లభించటానికి వీలుగా మన విదేశాంగ విధానాన్ని సవరించుకోవాలి" అని ఆయన ప్రతిపాదించారు

డా॥ కాళీ ముఖర్జీ గారు పొగుబడి భూములను ఆర్థికంగా గిట్టుబాటు అయేటట్లు తూచ గట్టాలనీ ధాన్యనేకరణ, పంపిణీ ఇంకా బాగా జరగాలనీ అన్నారు

ఆహారమంత్రి సంస్కృతి, పారస్యశాల గురించి మాట్లాడుటానికి బదులు గ్రామాలకు వెళ్లి అధికాహారోత్పత్తి చేసేట్లు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు

మంత్రుల్లో భేదాభిప్రాయం

ఈ తీర్మానం మీద చర్చను డా॥ యి దా దేశాయిని మౌన్ బి కామత్ గారు ప్రతిపాదించగా ఆహారమంత్రి మున్షీగారు అంగీకరించారు కాని, కామత్ గారు జాబులుపారు తగిన కారణాలు చెప్పలేదని డిప్యూటీ మంత్రి తిరుమలరావుగారు ప్రతిపక్షనేతలు అధ్యక్షుస్థానంలో కూర్చున్న మహారాణా గారు ప్రభాభిప్రాయాన్ని కనుక్కొగా కామత్ గారి మాటవరకు అనుకూలంగా నేడున్నది అయినప్పటికీ తీర్మానం మీద తగినంత చర్చ జరగలేదన్న కారణంతో ఆమె కాని అనుమతించలేదు

ఎ ఎం రత్నస్వామిగారు మాట్లాడుతూ రైతుల ఆదాయం జీవిత పరిస్థితులు పెరిగితే నేకాని ఆహారోత్పత్తి పథకాలు శ్రద్ధగ సాగుతాయని అన్నారు వి కలుగవల్లిగారు మాట్లాడుతూ కాపులు తక్కువంటటానికి రైతులకిచ్చినడబ్బు ఇతర విధాల ఖర్చుపెట్టబడినదనీ, ఇచ్చినడబ్బును పట్టి ఎంతో మంది పొగుకిందికి వచ్చినట్లు తెలుస్తుంది కాబట్టి ఇతర ప్రాంతాలకు ఖర్చుపెట్టటానికి కారణం అది కాని త్రవ్వించటానికి చాలినంత ఉండక పోవటమేనని అయన చెప్పడి కాదు

గ్రామాల్లో కాపులకులు రైతులకన్నా కంటే మిగులు ధాన్యాన్ని కొంటారు కనుక వారి పక్షపాతం చూపించటానికి ప్రయత్నం చూపెట్రారా గారు అన్నారు

డా॥ కంజీ జాన్ కాపేయమ్ గారు మాట్లాడుతూ భవం దుకాణాలు జరిగిందన్న ఉద్దేశంతో విశారణ ప్రతిపాదిత బడినదనీ ఆహార మంత్రి సంస్కృతికన్నా వ్యవసాయంమీద ఎక్కువ శ్రద్ధచూపించటం మంచిదని సలహా చేశారు

సమావేశం రేపటికి వాయిదా పడ్డది.

జమీందారీల రద్దు సవరణ బిల్లు

అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, ఏప్రిల్ 5 నేడు శాసనసభ్యుడు శ్రీ కె శివషణ్ముగం అధ్యక్షతను సమావేశమై పప్పుడు ప్రశ్నోత్తరముల అనంతరం సభాధ్యక్షుడు శ్రీగోపాలరెడ్డి నేడు అధికారకార్యక్రమమునిర్వర్తింపవలెనని" ప్రతిపాదన చేయగ శ్రీ కె నాగేశ్వరి విశ్వనాథం, బి యస్ మూర్తి బీగం అమీరుద్దీన్ అనధికారకార్యక్రమము నకు అవకాశమివ్వకపోవుట గురించి ప్రభుత్వమును విమర్శించి శ్రీవిశ్వనాథంగారు అతి ముఖ్యమైన "కట్టాలని ఛేదపుబిల్లు"కు నోటీసు ఇచ్చియున్నామనియు చర్చించుటకు అవకాశ మివ్వవలెననిరి సభాధ్యక్షుడు జాలిలో జరుగు సమావేశములో అధికారకార్యక్రమమునకు అవకాశ మిచ్చెదమని తెలిపిన మీద సభవారు మంత్రిగారి ప్రతిపాదనకు అంగీకరించిరి

తరువాత జమీందారీల రద్దు ద్వితీయ సవరణ బిల్లుమీద చర్చజరిగెను శ్రీ వటేశ్వరెట్టియార్ సవరణబిల్లు సవరణలను 1949 ఏప్రియల్ నుండి అమలుజరుపవలెనని సవరణ తెచ్చిరి ఎస్టేటును ప్రకటించుటకు పూర్వము జమీందార్లు ఇచ్చుము వచ్చినట్లు వ్యవహరించవచ్చునియు సవరణ అంగీకరించుటకు వీలు లేదనిరి

శ్రీవిశ్వనాథంగారు పెద్యూలులో తెలిపియుండే జమీందారీ గ్రామాలలో ప్రస్తుతం కోర్టులలో దావా లోనుండే గ్రామాలను తీర్పువచ్చినవిమీదట ప్రభుత్వప్రకటనద్వారా చేర్చుటానికి అనుకూలముగా నుండేలాగున క్లాజును చేయవలెనిరి

మంత్రిగారు సమాధానమిచ్చుచూ శ్రీ విశ్వనాథంగారు సూచించిన మాదిరి పెద్యూలు క్లాజులో తరువాత కొన్ని గ్రామాలను ప్రకటనద్వారా చేర్చుటకు న్యాయశాస్త్రము సమ్మతింపదనియు కొత్తగ్రామాలను చేర్చవలసివస్తే కష్టమైనను సవరణబిల్లునే తీసుకొని రావలసియుండునని తెలియజేసిరి

ఆపైని పెద్యూలుక్లాజును సభవారు ఆమోదించిరి

అనంతరం జమీందారీబిల్లు ద్వితీయసవరణ బిల్లును సభవారు కాపసముగా ఆమోదించవలెనని మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ప్రతిపాదించిరి

శ్రీ వెంకటగిరిరాజాగారు జమీందారీల విషయములో ప్రభుత్వమొసగు పరిహారమొత్తమును అధికభాగమును వీలాటి ఆలస్యం లేకుండా జమీందారులకు ఒప్పజెప్పడం జరుగవలెనని కోరిరి

శ్రీయం జి నరసింహశెట్టియార్ గారు పలు స్వల్పస్థితి జమీందారులకు పరిహారం మొత్తములను యివ్వడం ఆలస్యం జరిగేట్లయితే వారు తమ జీవనం యేరీతిగా గడుపుకోవాలని ప్రశ్నించిరి

శ్రీ ఆర్ వి స్వామినాథనుగారు కృషీవలులకి ప్రభుత్వానికి మధ్య యేవిధమైన మధ్యవర్తియును అతిడు జమీందారైనా సరే యీజాబుదారైనా సరే మిరాసీదారైనా సరే యుండని భూసంస్కరణ విధానమును మనము అనుసరించి తీరవలెనిరి

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఒక ఆఫీసరు ఒక గ్రామము అండర్ పెన్యూర్ గ్రామమని మొదట అభిప్రాయం తెలిపిన పరిశీలన తరువాత ఒక వేళ ఆ అభిప్రాయమును మార్చుకొన్నట్టయితే తప్పేమీ తనకు కన్పించలేదనియు పొరపాటున మొదట అతడు ఒక విధమైన అభిప్రాయము తెలిపి యుండినదానిని సరిదిద్దు కొన్నపుడు ఆక్షేపించ పనిలేదనియు తెలిపిరి శ్రీ స్వామినాథన్ గారు సుధ్యవర్తి యుండినదాని గురించిన సూచనకు సమాధానమొసగుచూ కాష్ట్రములో కొలు విధానము యే విధముగా సుడవలెనను విషయములను నివేదించుటకు ఒక కమిటీని ప్రభుత్వము యిదివరకే నియమించియున్నదనియు వారి సిఫారుసుల అందిన తరువాత భవిష్యత్తున ఇలా పంస్కరణను ఆలోచింపవచ్చునని నిరి

అపైని సభవారు జమీందారీ సవరణ బిల్లును కాసనముగా ఆమోదించిరి

కాంగ్రెస్‌లో ఐక్యత

(1 వ పేజీ తరువాయి)

నూనూ సమాలోచిస్తుందని అనుకుంటున్నారు తూనుమాలేశంలో ఏ ఐ సి సి జరపబలసిన లేదీ, జరగబలసిన ప్రదేశంగూడా నిర్ణయం కావచ్చు కుప్పాపికి కుప్పాపికి ఏ ఐ సి సి కలకత్తాలో సమావేశం కావలదని అనుకుంటున్నారు తూలకత్తా సమావేశంలోనే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీని ఎన్నుకుంటారు

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను తయారు చేయవానికిగాను కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమిస్తుందని ఇదివరకే ఏ ఐ సి సి జాబితి తయారుచేయబడి వచ్చునని తెలుస్తున్నది

కార్యవర్గం జాబు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ తగిన పొగరక ఉన్నాన్ని ఏర్పాటు చేయవాన్ని సూచించి సూచించి వచ్చు వల్లభ్ భాయ్ పటేల్ కేంద్ర ఒక నిధిని సేకరించడానికి కార్యవర్గం చేయానికి విజ్ఞప్తి చేస్తుందని అనుకుంటున్నారు

కాంగ్రెసు కార్యవర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: ఈ 7,8 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరు కావలసిందిగా పడమటి బెంగాలు ముఖ్యమంత్రి డాక్టరు బి సి రాయిగారికి ప్రత్యేకాహ్వానం వచ్చినట్లు తెలుస్తున్నది డాక్టరు రాయిగారు తన తేదీ వాడు ఢిల్లీకి బయలుదేరి పోతున్నారు

ఢిల్లీలో జరగనున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి రమ్మని పార్లమెంటు సభ్యులు త్రివేదీ గారికి సూచనా ప్రత్యేకమైన పిలుపు వచ్చినది

నిరశన వ్రతం

మదరాసు ఏప్రిల్ 5 కె రాజలింగేశ్వర రావుగారుధాన్యనేకరణ జేయమంటూ జరిపించిన నిరాహారదీక్షకు విరమించుకుని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రారంభించిన నిరశన వ్రతం నేటికి పదిరోజులయింది సాగుచున్నది నిన్న కొంత మంది కాపులకుటుంబాల వారిని మాట్లాడి

"శ్రీసంజీవరెడ్డిగారినే ఎన్నుకోవలెను"

కర్నూలుజిల్లా కాష్ట్రకాంగ్రెసు సభ్యుల విజ్ఞప్తి

కర్నూలు ఏప్రిల్ 5: కర్నూలు జిల్లానుంచి కాష్ట్రకాంగ్రెసు సభ్యులైన డి పి కుబ్బారెడ్డి, శ్రీ శివారెడ్డి బి ఎల్ వెంకటరెడ్డి పి వి కృష్ణారెడ్డి కె వెంకటశెట్టి, ఎం తమ్మారెడ్డిగారలు ఈ సంయుక్త ప్రకటన చేయుచున్నారు ——

"29 3 51 నేదీ ఆంధ్రపత్రిక ద్వారా మా జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ బి కుబ్బారెడ్డిగారు ఇచ్చిన ప్రకటనను మేము మనఃపూర్తిగా బలపరచుచున్నాము మేమెల్లరము శ్రీ నీలం సంజీవరెడ్డిగారికే ఓటునిచ్చుచున్నాము మిగతావారు గూడా వారికే ఇవ్వాలని కోరుచున్నాము"

మాకు జయము తథ్యం

నెల్లూరు, ఏప్రిల్ 5 "మన పోటీలో మాకు జయము నిశ్చయము" అని శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు రాయలసీమ నుంచి తిరిగివచ్చిన తర్వాత ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి

ఆంధ్రకాంగ్రెసు అధ్యక్షు ఎన్నికకు పోటీ చేయుటకు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 9వ తేదీ మద్రాసునుంచి కారులో తిరి వెళ్లుచున్నారు

రంగావర్గ యత్నాలు

చెన్నపట్నం ఏప్రిల్ 5 అధ్యక్ష ఎన్నికలు పిలిపినంతవరకు పాయిదా వేయించటానికి రంగాగారు ఢిల్లీ వెళ్లినారు అని ప్రకాశంవర్గీయకు లాకరు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపిరి అన్ని పాక్షములకు ఎన్నికకూర్తి అయినగాని న్యాయము జరుగదని మంత్రులు వారి బలమును ఉపయోగించుచున్నారనీ మంత్రివర్గ వ్యతిరేకులపరోపణ అయిఉన్నది ఈ ఆరోపణలన్నీ గత వర్కింగుకమిటీ సమావేశములో పాల్గొన్నవారు చర్చింపబడినవే అనియు, మరల జాటిని ఉద్ఘాటి చుట చర్చి తచర్యణమగుట తప్ప ప్రయోజనము ఉండబోదని మంత్రివర్గపక్షీయుకు లాకరు తెలిపిరి

ప్రకాశంగారి ప్రకటన

మద్రాసు ఏప్రిల్ 4 టంగుటూరి ప్రకాశం పంతులుగారు దినపత్రికలకు గావించిన ప్రకటన -

"నేను శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటించి, కాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుని ఎన్నుకొను ఓటుగలవారి తండ్రరినీ, తదితర ప్రముఖులను కలుసుకొని యుంటిని మంత్రివర్గమువారు భారీఎత్తున అసత్య ప్రచారములు చేసియున్నారు సంజీవరెడ్డిగారిని బలపరచుటకుగాను కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కళా వెంకట్రావుగారు అవలంబించిన మార్గమునెలిసో తెలుపుటకు వ్రాతపూర్వకమైన ఋజువులు నాకదనున్నవి వానిని చేనిప్పుడు కాక ఢిల్లీ మండి 7 వుదయం తిరిగివచ్చిన తదనంతరము బహిరంగ పరచ దలచియున్నాను గత నాలుగు ఏళ్లుగా మంత్రివరియులు తాముఅవలంబించిన అనుమానస్పదమైన చర్యలమూలముగా తమకెదో బలమేర్పడియున్నదను భ్రమనమ్మకములో వారిశాడున్నారనుటకు నా కెంతమాత్రము అనుమానమూలేదు"

అయ్యదేవర కాళేశ్వరరావుగారి ప్రకటన

విజయవాడ ఏప్రిల్ 5 అయ్యదేవర కాళేశ్వర రావుగారిట్లు ప్రకటించుచున్నారు

"రంగా సంజీవరెడ్డిగార్ల మధ్య పోటీ బలముగా నేయున్నది ఇరుపక్షముల ప్రతినిధులు పట్టుదలలతో పనిచేయుచున్నారు అన్ని జిల్లాలను డి వచ్చిన వార్తలనుబట్టి రంగాగారికే మెజారిటీ వస్తుందని విశ్వాసము కలుగుచున్నది పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రతినిధులు తమ కి ఓటునూ రంగాగారికే యిచ్చుటకు నిశ్చయించుకొన్నారు

మా ఓట్లు చీలిపోగలవని విశాఖపట్టణములో ప్రబలిన వదంతులను ఖండించి రంగాగారి పరమునకు ప్రచారము చేయుటకుగాను మా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పేట కాపయ్య గారు అప్పటికి వెళ్లియున్నారు. ఉత్తర దక్షిణ విశాఖలలో తమ వర్గమునకు బలము పన్నగిల్లినదని ప్రకాశంవర్గంవారు కి గల అసత్యమనీ పానిన ప్రచారం కేవలము అసత్యము ఆ జిల్లాలో ప్రకాశంగారు తమ బృందముతో ఇటీవల జరిపిన పరంటన ఫలితముగా వాతావరణము మారింతో ప్రోత్సాహకరముగా నున్నది మా పక్షమునకు 80 ఓట్లు పడగలవని అప్పటి మా ప్రతినిధులు నేడు ట్రంకు టెలిఫోను చేస

క్రీడారంగం

జటప్రోలు కప్ ఫుట్‌బాల్

మద్రాసు ఏప్రిల్ 5 జటప్రోలు కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు నందు నిన్న సాయంకాలం పచ్చయప్ప ఫుట్‌బాల్ క్లబ్బు జట్టు త్యాగరాయనగర్ ఫుట్‌బాల్ క్లబ్బు జట్టును 2 1 గోలులతో ఓడి చెను

మద్రాస్ హాకీ లీగ్

మద్రాసు హాకీలీగ్ నందు బుధవారం సాయంకాలం సుంగ శాకం యస్ గ్రర్సు జట్టునకు, ఎం ఎస్ ఎం రైల్వే జట్టునకు జరిగిన ఆట డ్రా అయినది ఈ ఆటలో పేపక్షుము ఒక్క గోలుకూడ కొయ్యలేదు

ఇంటర్‌రైల్వే హాకీ టూర్నమెంటు

బొంబాయి ఏప్రిల్ 4 సికింద్రాబాద్‌లో యీనెల 26 నుండి జరుగనున్న ఇంటర్ రైల్వే హాకీ టూర్నమెంటులో 11 జట్టులు పాల్గొంటున్నవి అటవారి కార్యక్రమమును యీ కింది విధముగా జరుపుటకునిశ్చయింపబడినది మొదటిరోజు 1 రైల్వేబోర్డుజట్టునకు నిజాం స్టేటుజట్టునకు 2 అయోధ్యటిర్టర్ యోస్, బెంగాల్ నాగపూర్ జట్టునకు 3 జోధ్‌పూర్ రైల్వేజట్టునకు గ్రేడ్ ఇండియన్ పెలీక్యులా జట్టునకు రెండవ రోజు 4 బొంబాయి బరోడా సెంట్రల్ ఇండియా జట్టునకు తూర్పుపంజాబు జట్టునకు 5 దక్షిణభారత జట్టునకు ఒకటిలో గెలుపొందినజట్టునకు 6 రెండులో గెలుపొందిన జట్టునకు, మూడులో గెలుపొందినజట్టునకు 7 తూర్పుభారతజట్టునకు ఎం ఎస్ ఎం జట్టునకు

ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్

లండన్, ఏప్రిల్ 3 ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటులో ఇంగ్లండు ఇండియాలమధ్య జరిగిన మొదటిఅధికారపెష్టుఆటయందు ఇంగ్లండు నేటిరాత్రి ఇండియాను 8-1 స్కోరుతో ఓడించెను అర్ భంజారి (బెంగాల్) ఒక్కడుమాత్రం ఒక కింగిల్సుఆటలో గెలుపొందెను మిగిలిన 8 ఆటలలోను ఇండియా ఓడిపోయెను

ప్రకటన

గన్నవరంలో (కృష్ణాజిల్లా) మా ఆంధ్రపైనిక పచిత్రవార భారతి మాసపత్రికలను వారి స్వంతభాధ్యతపై విక్రయించుటకు శ్రీ A V బుచ్చేశ్వరరావుగారి స్థానే శ్రీ బంకా రామారావుగారిని 1-4 51 నుండి నియమించడమైనది

* * *

సికింద్రాబాద్‌లో మా ఆంధ్రపైనిక పచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాధ్యతపై విక్రయించుటకు శ్రీ K N కొండారుగారిని 1 4-1951 నుండి నియమించడమైనది

* * *

హైదరాబాద్‌లో మా ఆంధ్రపైనిక, పచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాధ్యతపై విక్రయించుటకు శ్రీ M శేషగిరిరావు (గోలీసుడా తమన్) గారిని 1-4-1951 నుండి నియమించడమైనది

మేనేజరు, ఆంధ్రపత్రిక

GOLDEN JUBILEE OFFER
MADE UNDER SPECIAL INSTRUCTIONS.
EACH GTD FIVE YEARS

No 1 — Size 9½
5 Jewels Chrome 32/- Rolled Gold 35/-
7 Jewels Chrome 37/- Rolled Gold 40/-
15 Jewels „ 46/- Rolled Gold 48/-

No 2 — Size 7½
5 Jewels Chrome 31/- Rolled Gold 35/-
7 Jewels Chrome 33/- Rolled Gold 37/-
15 Jewels „ 45/- Rolled Gold 47/-

No 3 — Size 11
5 Jewels Chrome 22/ Superio 24/-
With Radium 24/- Centre Second 25/-
Water Proof 15 J wels 60/

No 4 — Size 8½
5 Jewels Chrome 32/- Rolled Gold 34/-
7 Jewels Chrome 34/- Rolled Gold 36/-
15 Jewels „ 48/- Rolled Gold 56/-

No 5 — Size 6½
5 Jewels Chrome 24/- Superior 27/-
Rolled Gold 30/- Superior 33/-
15 Jewels Chrome 45/ Superior 48/-
Eng Time Piece 24/- S perior Eng 25/-
Pocket Watch 12/ Superior 15/-
Packing Postage Sales Tax Free.
CARONA WATCH CO,
Post Box No 6729 Calcutta—7

1 & only Sure Remedy DADRUBINAS for
ECZEMA
RINGWORM
& ALL SKIN DISEASES
SOLE MFGRS
PARTABMULL GOBINDRAM
CALCUTTA
స్టాకిస్టులు కావలెను

అంతర్రాష్ట్రీయ వ్యాపారసుంకాలు

1955 ఏప్రిల్‌నాటికి పూర్తిగా రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 హైదరాబాద్ సౌరాష్ట్ర, మధ్యభారత్, రాజస్థాన్‌లలో వసూలు చేస్తున్న అంతర్రాష్ట్రీయవ్యాపారసుంకాలు (కస్టమ్స్) 1955 ఏప్రిల్ 1 వ తేదీలోపుగా పూర్తిగా రద్దుకాగలవని సంస్థానశాఖమంత్రి గోపాలస్వామి అయ్యంగార్ నేడు పార్లమెంటులో వెల్లడించారు

"హైదరాబాద్ ప్రభుత్వం ఈ సుంకాలను క్రమక్రమంగా తగ్గిస్తున్నది దినుమతి సుంకాల్లో ఆహారపదార్థాలమీద 40% ఇతర వస్తువులమీద 25% తగ్గించబడినవి ఇంకా తగ్గించే విషయమై ఆలోచనలో ఉన్నది తగింపు ఎట్లా జరగాలో సంస్థానప్రభుత్వం నిర్ణయిస్తుంది దానిని భారతప్రభుత్వం ఆమోదిస్తుంది అని ఆయన వివరించారు

1951 లో కేంద్ర ఆహార నిల్వలపంపకం

మున్షీ వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 4 "1951లో ప్రభుత్వ ఆహార నిలవలలో నుంచి రాష్ట్రాలకుఇచ్చే నిమిత్తం 90 లక్షల టన్నులను వాడవలసి వుంటుంది ఈ సంగతిలో అన్నిచోట్లా సేకరణ మొత్తం 85 లక్షల టన్నులుమాత్రమే ఉంటుంది ఈ లేదా 55 లక్షల టన్నులే కాక, మరి 9 లక్షల టన్నుల కొరత నిలవలలో ఏర్పడుతుంది" అని ఆహారమంత్రి మున్షీ నేడు పార్లమెంటులో వెల్లడించారు

భూమి క్రయ విక్రయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 పంజాబ్‌లోను కొన్ని సంస్థానాలలోను వ్యవసాయదారులు కానివారు పంటభూములు కొనరాదని నిషేధించే లా డీ ఎలియ సేషన్ చట్టాలు రచన చేసే విషయాన్ని భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది అట్టి చట్టాలు రాజ్యాంగచట్టంలోని ప్రాథమికాస్వాత్యాలకు విరుద్ధమైన కారణం చేత చెల్లనివని ఇక్కడి న్యాయశాస్త్ర నిపుణులు చెబుతున్నారు ఈవిషయంలో భారతప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తున్నది

భిక్షుకవృత్తి నిర్మూలనం

బొంబాయి ఏప్రిల్ 3 భిక్షులకు ధర్మం చేయుట మానవలెనని బిచ్చగాండ్ర ఉపయోగమునకై వినియోగపడు కేంద్ర నిధి ద్రవ్యము సమర్పించవలెనని బొంబాయి గవర్నరు కాజా మహారాజ్ గారు భిక్షుకవృత్తి నిర్మూలన వారమును ప్రారంభించుచు నేడు ఉద్బోధించిరి

బొంబాయిలో భిక్షుకవృత్తి లలితకళ యైనదని పౌరులు తమ భాగ్యతను గురించి భిక్షుక శరణాలయముల కృషికి దోహదమొసగవలెనని సభాధ్యక్షత వహించిన మేయర్ పాటిల్ గారు ఉద్బోధించిరి వివక్షతలేకుండా దానముచేయుట మాని తామిచ్చు ద్రవ్యమును ఒకనిధికి సమర్పించవలెనని బొంబాయి ఆర్చిబిషప్ పౌరులను కోరెను విచక్షణలేకుండా దానము చేయుట మాని, తమ ధనమును పౌరులు ఒకనిధికి సమర్పించవలెనని కోరుట ఈ పారోక్షస్థితి యున్నది భారతదేశములో 20 లక్షల యాచకులున్నారని అంచనా వేయుచున్నారు కేంద్రనిధిలో భిక్షుక శరణాలయము నేర్పరిచెదరు వృద్ధులను యాచకులను పోషించెదరు పారిశ్రామిక కర్మాగారము నేర్పరిచి, అప్పట భిక్షుకులకు చేతిపనులు నేర్పెదరు

పప్పు పరిశ్రమలో విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3. దేశములోబట్టల మిల్లులను స్థాపించుటయందు బ్రిటిషువారు తప్ప ఇతర దేశీయులెవరూ పెట్టుబడిని పెట్టలేదనియు ఆ మొత్తము సు 9 కోట్ల రూపాయలు అనియు వాణిజ్యమంత్రి పార్లమెంటులో తెలిపెను

ప్రపంచ జనాభా

న్యూయార్కు ఏప్రిల్ 4 ప్రపంచం జనాభా జరిగిన 30 ఏండ్లలోను సాలుకు 1% చొప్పున 183 కోట్ల 40 లక్షలనుంచి 207 కోట్ల 30 లక్షల కాకా పెరిగిందని సమితి శాఖాకు జనపరి గణకుడు ప్రకటించారు అంటే ఈ 30 ఏండ్లలోను ప్రపంచ జనాభా 54 కోట్ల 40 లక్షల పెరుగుదల చూపిందన్న మాట

1949 లో ప్రపంచం జనాభా ఖండాలవారీగా యీ విధంగా వుంది ఆఫ్రికా 19 కోట్ల 30 లక్షలు, అమెరికా 32 కోట్ల 10 లక్షలు, ఆసియా 125 కోట్ల 40 లక్షలు, యూరపు 59 కోట్ల 30 లక్షలు ఓషేనియా 1 కోటి 20 లక్షలు

ఈ విధంగా గనుక జనాభా పెరిగినట్లయితే ఒక 10 సంవత్సరాలలో ఇప్పటికి రెట్టింపు అయిపోగలదని వీరు పేర్కొంటున్నారు

స్త్రీవోటర్ల విధులు

బొంబాయి ఏప్రిల్ 3 కాథోలికజనరల్ ఎలెక్షనులో స్త్రీలకుగలహక్కులు కార్యశీలత విషయమై దేశము తమస్త్రీలను ఉద్బోధింపవలెనని అఖిలభారత మహిళాసభవారు గడంగెదరని సభాకార్యదర్శిని శ్రీమతి కామేశ్వరమ్మ కుప్పస్వామినాథి నేడిచ్చట చెప్పెను

భారతదేశములో ఏడెనిమిదికోట్ల స్త్రీలకు కోటింగుహక్కు లభించుట అత్యంత చారిత్రాత్మకమైన విషయమని, ఈ అవకాశమును భారతిమహిళలు సరిగా ఉపయోగించుకొనవలెనని శ్రీమతి కామేశ్వరమ్మగారు చెప్పారి భారతప్రభుత్వమువారి ఫిల్మ్‌శాఖ చిన్న ఫిల్ములను తయారుచేసి నిరక్షరాస్యులగు గ్రామస్థులకైతము కామేమి చేయవలెనో తెలిపికొనునట్లు చేయవలెనని శ్రీమతి చెప్పెను

భారత ప్రభుత్వ ఆహార విధానం

కేరళ యూనియన్ శాసనసభలో మంత్రి విమర్శ

త్రివేంద్రం ఏప్రిల్ 3 తిరువాన్కూరు కొచ్చిన్ యూనియన్ శాసనసభలో ఆహార సమస్యమీద చర్చను ప్రారంభిస్తూ, ఆ రాష్ట్రాల ఆరికమంత్రి శ్రీ ఎ జె జాన్ భారతప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానంవల్ల రాష్ట్రీయుల్కు స్తోమత్తు లిగాడు అయిపోయేటట్లు కన్పిస్తున్నదని హెచ్చరించారు

ఇందుకు ఆయన తన ఉపన్యాసంలో రెండు కారణాలను చూపారు (1) సంస్థానాన్ని ఆరికంగా కేంద్రంతో విలీనంచేసిన సందర్భంలో చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి భారతప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఈ విలీనంవల్ల వచ్చిన నష్టాన్ని భరించవలసిగాను ఏటా ఆ నష్టంలో 75% దాకా భరిస్తానని అంగీకరించి దీనిని ఆహారం విషయమై సబ్సిడీక్రింద ఇవ్వనలసిన మాట ఇచ్చింది ఇప్పుడు కేంద్రప్రభుత్వం తక్కిన రాష్ట్రాలకు ఇస్తున్న సబ్సిడీలను తగ్గించడాన్ని చూపి, ఈ రాష్ట్రానికి గూడా అట్లాగే తగించవలసి వుంటుందని మాట దబ్బర పడింది

(2) ఆహారధాన్యాలు అధికంగా వున్న ప్రాంతాలనుంచి వాటిని దిగుమతి అవుతున్న ధాన్యాలకన్న తక్కువధరకు పరఫరా అయ్యేటట్లు చూడవలసిన కేంద్రం మాట ఇచ్చింది తీరా యు పి నుంచి, మరి పి పి నుంచి ధాన్యాలు వచ్చాయి వాటికంటె దిగుమతి అయిన ధాన్యాలకన్నా ఎక్కువగా వుంది ఈ నష్టాన్ని సబ్సిడీ ఇచ్చి పూడ్చమని ఈ రాష్ట్రం కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది

శ్రీ జాన్ తన ఉపన్యాసంలో కాలు అనుసరిస్తున్న ఇట్టి విధానం ఎట్టి విపర్యాసాలకు దారితీస్తుందో, ఈ రాష్ట్రంయొక్క ఆర్థికాంగాన్ని ఎంతగా తగ్గాడు పరుస్తుందో గ్రహించుకోవలసిందని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు

ఆహార సబ్సిడీలు

[ఆంధ్రపత్రిక విలేకరి]

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 ఆహార ధాన్యాల సబ్సిడీ విషయంలో మొదట తీసుకున్న నిర్ణయాన్నే అమలు జరపడానికి భారతప్రభుత్వం నిశ్చయించినదని ఈ సాక్ష్యాన్ని గ్రామీణ ప్రాంతాలకుకూడా వర్తింప చేయాలటూ బొంబాయి ప్రభుత్వం చేసిన అభ్యర్థనను నిరాకరించినదనీ తెలుస్తున్నది నాలుగు పారిశ్రామిక ప్రాంతాలలోను ఆహార సబ్సిడీ తగ్గించి, గ్రామీణ ప్రాంతాలకు సబ్సిడీ ఇవ్వాలని కోరుతూ ఒక ప్రణాళిక తయారు చేయడం జరిగింది భారత ప్రభుత్వం ఈ ప్రణాళికను నిరాకరించినదట ఇట్టి చర్యవల్ల నగరాలలో ఆహార ధాన్యాలధరలు పెరుగుతాయని లాలీ వరాలవారు చెబుతున్నారు

ఈ సందర్భంలో భారత వాణిజ్య మండలులసమాఖ్య అధ్యక్షుడు ఇలా వ్యాఖ్యానించారు - "ఆహార ధాన్యాల ధరలు పెరుగకుండా నిరోధించే నిమిత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సబ్సిడీ ఇస్తున్నది కాని, రాష్ట్రప్రభుత్వాలు ఆహార ధాన్యాలపైనా తిరిగిర అత్యవసర వస్తువులపైనా విక్రయపు పన్ను విధిస్తున్నవి తత్ఫలితంగా ధరలు మరి త ఎక్కువగా పెరుగుతున్నవి

భారతప్రభుత్వం ఈవిషయాన్ని రాష్ట్రాలకు తెలియపరచింది కాని పార్లమెంటు అనుమతి లేనంతవరకు కేంద్రం ఈ విషయంలో ఎట్టిచర్యను తీసుకొనజేదు రాజ్యాంగచట్టరీత్యా ఏయే పరకులు ప్రజాజీవితానికి అత్యవసరమైనవో శ్రేణి చేసి చట్టాన్ని త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరుగుతుంది

అధికారిపై మూకల ఆగ్రహము

కలకత్తా, ఏప్రిల్ 3 కలకత్తా నగరములో డొంగతనమగా బియ్యం రవాణా చేయువారిని పట్టుకొనుటకు వెళ్లిన ఒక ఉద్యోగి యను వారిని పోవువాగు కొందరు నేటి ఉదయము అగ్రహావేశపరవశులను మూకలు వారి నుండి రక్షించిరి దొంగతనంగా బియ్యం తీసికొని పోవుచుండిన కొందరు స్త్రీలను ఈ అధికారి తరిమినప్పుడు ఒక స్త్రీ చచ్చి క్రింద పడగా జనసమూహము అధికారిని పట్టుకొని మర్దించిరి ఈసందర్భమున బిడ్డగల అరెస్టయిరి

యు పి ముఖ్యమంత్రితో నేపాల్ మంత్రి చర్చ

లక్నో ఏప్రిల్ 3 ఉత్తరప్రదేశ్ సరిహద్దున, నేపాలులో అరాజకపరిస్థితులు నెదుర్కొనుటకు గైకొనదగిన చర్యల విషయమై నేపాలు ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ భారత్ మణిశర్మగారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హోంశాఖమంత్రి మున్నగువారితో చర్చలు నేడు జరిపెను గావించిరి ఈ నేపాలుసందలి పరిస్థితి ప్రాంతముల పరిస్థితులను స్వయముగా తెలిసికొనుటకుగాను శ్రీ భారత్ మణిశర్మగారు నేటిరాత్రి పరిహద్దుజిల్లాయగు బహరైచ్ వెళ్లుచున్నారు

నేపాలులో మొదటి రేడియోస్టేషను

కాట్మాండు, ఏప్రిలు 4 నేపాలులో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేయబడిన రేడియో నిన్నటినుంచి పనిచేయుచున్నది

ఇది కాట్మాండూలోనుండి ప్రసారాలలోకలదు దీనిని నేపాలుప్రభుత్వ ప్రచురణశాఖామంత్రి బాలకృష్ణశర్మగారు ప్రారంభించిరి

ర్యూకూ దీవులు

టోకియో ఏప్రిల్ 3 ర్యూకూదీవుల్లో తాత్కాలికంగా ఒక కేంద్రప్రభుత్వం ఏర్పడి నట్లున్నా ఆ ప్రభుత్వం ప్రపంచప్రజాస్వామ్యరాజ్యాలతోపాటు పనిచేయ నిశ్చయించుకొన్నట్లున్నా, జనరల్ మెకార్థర్ నేడు ప్రకటించారు

రెండో ప్రపంచ సంగ్రామానికి ముందు జపానుసామ్రాజ్యంలో భాగంగావున్న యీ దీవులను అమెరికా ఆతరువాత తన ఆజ్ఞాయిత్తీలోవుంచుకొని, మెకార్థర్‌ను వాటికిమిలిటరీ గవర్నర్‌గా నాను, కల్నల్ శేమ్సు లూపిన్‌ను సివిల్ పరిపాలకునిగ నను నియమించింది

గాంధీ స్మారక ప్రదర్శనశాలలు

నిధి ధర్మకర్తల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 గాంధిజాతీయ స్మారకనిధి శాలుకు ధర్మకర్తృ సంఘం వారి వార్షికసమావేశం మార్చి 31 వ తేదీ నాడు ఇక్కడ జరిగింది ఇతరవరకూ వచ్చిన వసూళ్లు ఖర్చయిన మొత్తం ముందు ముందు జరుగనున్న పని మొదలైన వివరాల పరిశీలన జరిగింది సదరు సంఘ ఉపాధ్యక్షులు దేవదాసు గాంధిగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు ఈ క్రింది గర్మకర్తలందరూ హాజరైనారు - రావసూర్‌లాల్ శ్రీమాలీ రాజగోపాలాచారి అబ్దుల్ కలాం ఆజాద్, డాక్టర్ పట్టాభిసీతారామయ్య రాజకుమారి అమృతకౌర్ జగ్జీవనరాం, జి డి బిర్లా, శ్రీరాం, ఆశాదేవి ఆర్యనాయకం శ్రీమతి యశోధర, కృష్ణదాస్ జాజూగార్లు

సభవారు ఆమోదించిన వార్షిక వివేదికను బట్టి తెలిసిన లెక్కల వివరాలివి - ఇప్పటివరకు ఈ నిధికి వసూలైన మొత్తం రూ 11, 84 68, 567 14 9, 1950 డిసెంబరు 31 దాకా ఈ నిధిబాపతునుండి అయిన ఖర్చు మొత్తం రూ 47, 88, 891 9 8

గాంధీజీ సబర్మతీ ఆశ్రమాన్ని, సేవాగ్రామ ఆశ్రమాన్ని, ముఖ్యంగా ఆయన నివసిస్తూ వచ్చిన కుటీరాన్ని ఇంకా ఆయనకు సంబంధించిన ముఖ్యస్థలాలనూ యథారీతిగా కాపాడడానికిన్ని, భద్రపెట్టడానికిన్ని తగిన ఏర్పాట్లు జరిగాయి

పూనా సమీపంలో గాంధీజీ సెలకొల్పిన ఉరులీకాంచన్ ప్రకృతి చికిత్సాకేంద్ర పోషణకు నిధినుండి కొంత మొత్తం కేటాయించబడింది

గాంధీజీ ఉత్తర ప్రత్యుత్తరాలను ఫిలిము తీసి వాటికి శాశ్వత రూపం కల్పించడానికిన్ని, ఢిల్లీ వార్దా, సబర్మతుల్లోనూ దక్షిణాదిన మరొక తగిన చోటను మొత్తం శాలు సస్మారక ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయడానికిన్ని, ఆయన దివ్యజీవితంలోని ముఖ్యఘట్టాలను ఫిలిము తీయించడానికిన్ని గాంధీ మందిరాలనే పేరుతో నిర్మాణాత్మక కార్యాలకు గ్రామకేంద్రాలు స్థాపించడానికిన్ని, ఇంకా ఇటువంటి గాంధీజీకి ప్రియమైన పనులు నిర్వహించడానికి ఈ సంఘంవారు తీర్మానించుకొన్నారు

యూరపుకు అమెరికన్ సైన్యాల రవాణా

సెనేట్ నిర్ణయాలపై అధికార వర్గాలవారి తీవ్రవిమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 3 కాంగ్రెసు అనుమతి లేకుండా సాలును డివిజన్లకన్న ఎక్కువ సైన్యం యూరపుకు పంపకూడదంటూ అమెరికా సెనేట్ తీసుకున్న నిర్ణయాన్ని అధికార వర్గాలవారు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఈ నిర్ణయం రిపబ్లికన్ పార్టీకి ఒక విజయమని వారి అభిప్రాయం

పశ్చిమ యూరపుపై ఇకముందు దాడి జరుగకుండా నిరోధించడానికి అమెరికా కృషి చేయాలని అభ్యర్థిస్తూ ఫ్రెంచి అధ్యక్షుడు ఆరియోల్ ప్రసంగించిన తరువాతి కొలది గంటలలోనే సెనేట్ ఇట్టి నిర్ణయం తీసుకొనడం దురదృష్టమని రాజకీయ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు

అయితే కాంగ్రెసు అనుమతితో నిమిత్తం లేకుండా విదేశాలకు యుద్ధేచ్ఛగా సైన్యాలు పంపే అధికారం తనకు ఉన్నదని అధ్యక్షుడు ట్రూమన్ లోగడ ఎన్నోసార్లాయాలు స్పష్టం చేశారు

అయినా ఇప్పటి సెనేట్ నిర్ణయం ఫలితంగా తన అధికారం రద్దు అవుతుందా అనే విషయాన్ని నిర్ణయించవలసినదని అధ్యక్షుడు సుప్రీంకోర్టును శాసనమ్మనని కోరదలు నూచిస్తున్నారు

అమెరికన్ సెనేట్‌లో రిపబ్లికన్‌తీర్మానం ఓటమి

వాషింగ్టన్, ఏప్రిల్ 3: "యూరపుకు సాలునుడివిజన్ల కన్నా ఎక్కువసైన్యం పంపాలంటే ప్రెసిడెంటు ట్రూమన్ ముందుగా కాంగ్రెసును సంప్రదించాలి" అని రిపబ్లికన్ పక్షం ప్రతిపాదించిన తీర్మానాన్ని అమెరికన్ సెనేట్ నేడు తోసివేసింది

ట్రూమన్ హెచ్చరిక

వాషింగ్టన్ ఏప్రిల్ 3 "కమ్యూనిజం నుంచి ఆత్మరక్షణ చేసుకోగలమన్న విశ్వాసంతో అమెరికా, యూరప్‌లప్రజలు అధిక భారాలను భరించాలి" అని ప్రెసిడెంటు ట్రూమన్ అట్లాంటిక్ ఒప్పందపు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో నేడు మాట్లాడుతూ హెచ్చరించారు

పశ్చిమ యూరప్‌కు అమెరికా ఆయుధాలు

వాషింగ్టన్ ఏప్రిల్ 3 "కడచిన 12 నెలల లోనూ అమెరికా పశ్చిమ యూరప్ దేశాలకు సైనికసహాయం స్వీకరిస్తున్న దేశాలకూ మొత్తం 10 లక్షల టన్నుల ఆయుధ సామగ్రిని సప్లయిచేసింది" అని అమెరికా రక్షణ పన్నాలశాఖాధ్యక్షుడు అధ్యక్షుడు విల్సన్ నేడు వెల్లడించారు.

ప్రస్తుతం అమెరికా సాయుధబలాలసంఖ్య 80 లక్షలని ఆయన తెలియజేశారు

ఇండియా జపాన్ వాణిజ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 జపాన్ ఇండియాలమధ్య కొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకొనటానికి సంప్రదింపులు జరుగుతున్నవని వాణిజ్యశాఖ సహాయమంత్రి కర్మార్కర్‌గారు డా॥ రాంసుభగ్ సింగ్ గారి ప్రశ్నకు జవాబిస్తూ నేడు పార్లమెంటులో వెల్లడించారు

"1951 జూన్‌వరకూ కనీసటి ఒప్పందం అమల్లో ఉంటుంది 1950 జూలైనుంచి ఇప్పటివరకూ ఇండియా 85 లక్షల పౌండ్ల సరుకును ఎగుమతిచేసి 125 లక్షల పౌండ్ల సరుకును దిగుమతిచేసినది కొత్త ఒప్పందంలో భారతప్రభుత్వం జపాన్ ఆటబట్టలు దిగుమతిని కానీ, పాత ఇనుము ఎగుమతిని కానీ అనుమతించదు" అని ఆయన వివరించారు

విజయవాడలో కొత్తబస్సు రూట్లు

మద్రాసు, ఏప్రిల్ 4

శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ కాళేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిచ్చుచు (1) నెల్లూరుజిల్లా గేటు మండి ముత్యాలం పాడుకు, (2) దురగుడి మండి రీజియనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుకు వరకు, (3) రామావరమునుండి కోలేటివరకు (4) కృష్ణా కేవుమండి పటమట వరకు కొత్తగ బస్సులు వేయుయోచన యున్నదనియు, ఈ విషయమై కృష్ణా రీజియనల్ ట్రాన్స్‌పోర్టు అధికారి విజయవాడ మునిసిపల్ కవున్సిల్‌తో సంప్రదించియున్నారని తెలిపిరి

తిమ్మరాజు లక్ష్మీనారాయణ అరెస్టు

ఒంగోలు తాలూకా కొణిజేడు గ్రామమునకు చెందిన తిమ్మరాజు లక్ష్మీనారాయణ అనేవారిని అరెస్టుచేయలేదనీ అందువలన మిగిలిన ప్రశ్నలు ఉత్పన్నము కావని శ్రీ గోపాలరెడ్డి నేడు అసెంబ్లీలో శ్రీ వి రాఘవయ్యకు తెలిపిరి

శ్రీ రాఘవయ్య భర్తజాడ తెలుపవలసిందని లక్ష్మీనారాయణ భార్య జిల్లా అధికారులకు వ్రాసుకొన్నా సమాధాన మివ్వలేదు

శ్రీ గోపాలరెడ్డి అరెస్టు చేయలేదు ఆచూకీ తెలియని యెడల బాధ్యత ప్రభుత్వమువారిది కాదు

శ్రీ విశ్వనాథం అరెస్టు చేయకపోతే ఆయనను పోలీసులు ఎక్కడికో తీసికొని వెళ్ళిరి గదా? ఆయన ఆచూకీ తెలిపెదరా?

శ్రీ గోపాలరెడ్డి లక్ష్మీనారాయణను అరెస్టు చేయలేదు ఆయన ఆచూకీ తెలుసుకొన గోరిన ప్రభుత్వము తెలుసుకొనుటకు ప్రయత్నించ గలదు

రాయలసీమ అభివృద్ధిబోర్డు

అయిదు సంవత్సరముల మీద చిన్న చిన్న పనులను పరిశీలించి నిర్వహించే నిమిత్తము మొత్తముగ కోటి రూపాయలు మంజూరు చేయుటగురించి ప్రభుత్వమువారు యోచన చేయుచున్నారని శ్రీ పిశారామిరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపిరి

అనంతపురంలో ఆహార పదార్థాల నిషేధము

అనంతపురం జిల్లాలోని కదిరి హిందూపురం మడుకశిర ధర్మవరం, కల్యాణదుర్గం, పెనుగొండ తాలూకాలలో పైమూరు సరిహద్దు నుండి కిలోమీటర్లు దాటి బియ్యము ధాన్యము రాగి జోళము చాపై, అరిగె కొర్ర వరిగెలు కంబు గోధుమ పప్పులు లేకుండా రవాణా నిషేధింప బడినదని ఆహారమంత్రి నేడు అసెంబ్లీలో తెలిపిరి కాని 12 పళ్ళకు మించని పప్పు ఈ పుత్తర్వు వర్తించదని కూడ మంత్రిగారు తెలిపిరి

ధర్మవరంలో వ్యవసాయపరిశోధన కేంద్రం

మద్రాసు ఏప్రిల్ 4 రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డువారి సిఫార్సుల ననుసరించి అనంతపురంజిల్లా ధర్మవరములో వ్యవసాయ శోధన కేంద్రమును స్థాపించుటకునూ, జిల్లా అభివృద్ధి కమిటీలకు విశాల మొత్తమును రు 3000 ల నుండి రు 5000 లకు పెంచుటగురించిన్నీ లోకలల్ కౌన్సిల్ పూర్తి అయిన తరువాత హైకలల్ కౌన్సిల్ త్రవ్వుట గురించిన్నీ ప్రభుత్వమువారు పరిశీలన చేయుచున్నారని శ్రీ పిశారామిరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపిరి

ఇదిగాక హిందూపురములో కుక్కుటకేంద్రమును ప్రారంభించుటకు కలవపల్లి (అన తపురం) వద్ద వంతెన నిర్మాణము గురించికూడ ప్రభుత్వమువారు యోచనచేయుచున్నారని శ్రీ రెడ్డిగారు సమాధానములో తెలిపిరి

వడ్డీ వ్యాపార బిల్లు

మద్రాసు ఏప్రిలు 4 వడ్డీ వ్యాపారస్థుల బిల్లును చేయుటకు ప్రభుత్వమువారు యోచన చేయుచున్నారనియు, ప్రాథమిక బ్యాంకుల ద్వారా రాయలసీమలో 4% మీదవడ్డీకి ఇచ్చుటకు వీలుగ కేంద్ర తనఖాబ్యాంకుకు ప్రభుత్వమువారు విరాళములు మంజూరు చేసియున్నారని స్థానికపాలన మంత్రి శ్రీ చంద్రమౌళి నేడు అసెంబ్లీలో శ్రీ నాగప్పకు తెలిపిరి

1950 జూన్ 30 తేదీనవున్న 22 784 సహకార సంఘములలో 6722 మూతిము లిమిటెడ్ సాపైటీలనియు, ఈ సందర్భమున శ్రీకళా వెంకట్రావుగారి మూడవ అంశాసహకార సహాపథ తీర్మానములు పరిశీలనలో వున్నవనికూడ చదమాళిగారనిరి

మలబారు కౌలు చట్టం అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, ఏప్రిల్ 4 అసెంబ్లీలో నేడు మధ్యాహ్నం మలబారు కౌలు చట్టం చర్చ జాయిదా వేయాలని కాప్య గారి ప్రతిపాదన నిరాకరి ప జడిశాక చట్టం కొన్నిలు సవరి చిన రీతి అంగీకరించ బడెను జనీలు లకు (భూస్వాములు) భూమిపైగల హక్కును "అబ్సల్యూట్" సర్వాధికారపు హక్కుగ నిర్వచించుచు కొన్నిలు సభ సవరణ ప్రతిపాదించెను ఆ నిర్వచనము సెలక్టు కమిటీవారు తొలగించి యుండిరి మలబారులో భూస్వాములకు భూమిపై సర్వాధికారములు కలవని కోర్టు తీర్పులు గలవు ఆ మాట చట్టంలో ఉంచాలని వారు పటుదలగ నున్నారు కాని వల్ల రయితులకు ఎట్టి నష్టం లేనప్పుడు అంగీకరి మాట కెట్టి ఆక్షేపణ లేదు అని న్యాయశాఖ మంత్రిగారు తెలిపిరి భూమిశిస్తు తనూలు చేయుటకు ప్రత్యేక చట్టము లేకుండా చేయుట గూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని కూడ మంత్రిగారు తెలిపిరి

అసెంబ్లీ కార్యదర్శి ఉద్యోగ విరమణ

తెన్నపట్నం ఏప్రిల్ 4 మద్రాసు శాసన శాల కార్యదర్శి డి కె వి రాఘవ వర్మగారు 32 ఏండ్లు ఉద్యోగముచేసి, విరమించు సందర్భమున ప్రతిభాయుతిమా గుసిరమా అయినవారి సేవన శాసనశాల కార్యక్రమము, సంప్రదాయమును గూర్చి వారి జ్ఞానమును ప్రశంసించుచూ శాసన సభా సాయకులైన తెన్నేటి గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రతిపాదించిరి శాసన తమ అనుభవమును గూర్చి ఒక పెద్ద గ్రంథమును వ్రాయవలెనని అభిలషించుచున్నామని రెడ్డిగారు తెలిపిరి వారు మంచి దృఢచిత్తులై దృఢగాత్రులై ఉద్యోగమునుండి విరమించుట సతోషకరమనిరి వారి సలహా అందరకూ ఇకనూ చిరకాలము లభించగలదని ఆశించుచున్నామనిరి తీర్మాన మామోదించబడిన మీదట సభ వాయిదా పడెను

శాసనసభా కార్యక్రమం

అసెంబ్లీలో స్పీకరు ప్రకటన

చెన్నపట్నం, ఏప్రిల్ 4 అసెంబ్లీలో స్పీకరుగారు

దొంగ దస్తావేజు సృష్టికి 3 నెలల ఖైదు

నర్సాపురం అసిస్టెంటు సెషన్సుజడ్జీ తీర్పు

నర్సాపురం, ఏప్రిల్ 2 దొంగ దస్తావేజు సృష్టించబడినట్లు నేరమారోపించుచు 7 గురిపై పెట్టబడిన కేసులో, అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ జి నాగిరెడ్డిగారు, మొదటి ముద్దాయి ముద్దాయీలను మాత్రమే నేరస్థులుగా పరిగణించి 3 మాసములు ఖైదు, 50/- లు జరిమానా విధించుచూ మిగతా నల్గురు ముద్దాయీలు నిర్దోషులని తీర్పుచెప్పిరి

స్థానిక పోలీసువారు ఐ పి సి 467 419, 199 రిజిస్ట్రేషన్ చట్టం 82 ఎ సి రెండు రెండ, సబ్ మేజిస్ట్రేటుగారివద్ద మొదట కేసు దాఖలు చేసిరి సబ్ మేజిస్ట్రేటు గారు కేసు విచారించి దస్తావేజుపై పూర్తి సంతకముచేసి 5 వ ముద్దాయి పైనా దస్తావేజు వ్రాసిన 6 వ ముద్దాయిపైనా కేసు కొట్టివేసి తక్కిన వారిని సెషన్సుకు కమిట్ చేసిరి 5 వ ముద్దాయిపై కేసుకొట్టి వేయుట అన్యాయమని పోలీసువారు జిల్లా కలక్టరుకు పిటిషన్ పెట్టుకొగా 5 వ ముద్దాయినికూడా సెషన్సుకు కమిట్ చేసిరి.

ప్రాసిక్యూషన్ ప్రకారం - కె వరసింహయి అనే అతను తన తాతగారిపేర వ్రాసినట్టుగా నొక దస్తావేజు వ్రాసి సదరు వరిసింహయి యితనేనని 1వ ముద్దాయి సబ్ రిజిస్ట్రార్ గారివద్ద హాజరయి, దస్తావేజుమీద వ్రేలుముద్ర వేసి రిజిస్టర్ చేసివాడు 1 వ ముద్దాయి కె వరసింహయి అని 3 వ 8 వ ముద్దాయి సబ్ రిజిస్ట్రార్ వద్ద నిరూపించిరి 4 వ ముద్దాయి దస్తావేజు పూర్తి సంతకం చేసినాడు 5 వ ముద్దాయి, దస్తావేజు వ్రాసినాడు 6 వ ముద్దాయి వరసింహయి కూతురు ఈమె 7 వ ముద్దాయి ఉంపుడుకత్తె

ఈ కేసులో 1, 6 ముద్దాయిలకు ఎం వెంకటరాయుడు, 2 వ ముద్దాయికి ఆర్ సూర్యనారాయణ 4 5 ముద్దాయిలకు ఎన్ వి శివరావు, 6 వ ముద్దాయికి పి సత్యనారాయణ గారలున్నూ, ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె సత్యనారాయణగారు పనిచేసిరి

గుంటూరు జిల్లా అధికాహారోత్పత్తి కార్యక్రమం

గుంటూరు, మార్చి 31 ఈజిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశము జిల్లా కలెక్టరు ఎస్ ఆర్సల్ జాన్ గారి అధ్యక్షతన నిన్న జరిగినది ఫ్లాటిస్టికల్ అసిస్టెంటు ఎం సత్యనారాయణగారు జిల్లా ఇరిగేషన్ పనుల అభివృద్ధిని విచారించిరి 1949 51లో సమాప్తము కావలసిన ఇరిగేషన్ నిర్మాణములలో 12 పనులు పూర్తి అయినవని తెలిపిరి 1951-52లో మరి 6 నిర్మాణములు అదనముగా తలపెట్టిరి 10వేల ఎకరములను మాగాణీగాచేయు లోంపేరు స్కైన్ ముప్రత్యేక ఇంజనీరు (కాపట్లు)గారు అమలు జరిపించుచున్నారు రైల్వేవారు నిర్మించవలసివున్న రెండు వంతెనల మూలముగా యీ పని 1951లో పూర్తికాకపోవచ్చును 7978 టన్నుల అమ్మోనియం సల్ఫేటు 1450 టన్నుల ఫాస్ఫేటు ఎరువుల పంపకము జరిగినది 4044 కాపులు త్రివ్వకమునకు నుంజారులు జరిగియుండగా 1298 కాపులత్రివ్వకము మాత్రమే జరిగినది విస్తృత వ్యవసాయము ఫలితముగా ఈ ఏడాది 24 169 టన్నుల అదనపు పంట లభించినది ఎకరమునకు 8409 కాపుల పంట పండించిన కుప్పల జాగయ్య (నంబూరు)కు రు 50/ల విలువగల ఎమ్మోనియా సల్ఫేటు ఎరువులు బహూకరించిరి పెదపడ్లపూడిలో కూరగాయల పుష్పోత్పత్తి చేయుచూరి కాకర్యాద్రము సహకార సంఘమును స్థాపించుచున్నారు ప్రభుత్వము వారుద్దేశించిన సామూదాయక వ్యవసాయ కేంద్రముల ప్రణాళికను ఎం ఎల్ ఎ వెంకట్రావు, పి శ్రీరాములుగార్లు కాపు అమలు జరిపించి చూపెదమనిరి (స్వ వి)

అచ్చివగుంటవారిపాలెమునకు ప్రథమ బహుమానం

గుంటూరు ఏప్రిల్ 2 "కంపోస్టు వారములో" ఎక్కువగా ఎరువు తయారు చేసినందున గుంటూరుతాలూకా అచ్చివగుంటవారి పాలెమునకు ప్రథమ బహుమానము వచ్చినది ఈబహుమానాన్ని నిన్న సాయంత్రము ఆ గ్రామములో జరిగిన బహిరంగ సభలో గుంటూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె సూర్యారావునాయుడుగారు బహూకరించిరి ఆ గ్రామములో మొత్తం 242 టన్నుల ఎరువును తయారుచేసిరి

సభకు గుంటూరుజిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం రామమూర్తిగారు అధ్యక్షతవహించారు శ్రీ రామమూర్తిగారు ఎరువుల ఆవశ్యకతనుగూర్చి విపులంగా ప్రసంగించిరి సభలో జిల్లా వ్యవసాయ డిమాన్స్ట్రేటర్ పి రామానాథరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పర్సనల్ అసిస్టెంటు సత్యనారాయణగారలు ప్రసంగించిరి కె సూర్యారావునాయుడుగారు తబహుమానాన్ని రిజిస్ట్రార్ వ్యవసాయ శాఖోద్యోగి శ్రీ జోగి రాజుగారు తెలుగులో వ్రాసిన వ్యవసాయ పుస్తకములు గ్రామములోగల మురళీధర గ్రంథాలయానికి బహూకరించిరి

పత్రికారచయితల వేసంగి పాఠశాల

గుంటూరు, మార్చి 31 గుంటూరుజిల్లా పత్రికారచయితల సంఘమువారు నిరుడు వేటపాలెంలో 15 రోజులపాటు పత్రికారచనలో శిక్షణ నిచ్చినట్లే ఈ ఏడాది మంగళగిరిలో మే 1 నుండి 16 వరకు తరగతులను ఏర్పాటుచేయ నిశ్చయించిరి. స్కూలు ఫైనలువరకు చదువుకొనియుండి, పత్రికారచనయందు అభిలాష వున్నవారు గుంటూరు జిల్లా పత్రికారచయితల సంఘము, (గుంటూరు)కు దరఖాస్తులు వెంటనే పంపవలెనని వారిలాల గోపాలకృష్ణయ్యగారు కోరుచున్నారు.

విశాఖ శ్రీకాకుళంజిల్లాల్లో ఆహార క్లిష్ట పరిస్థితి

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రికి జిల్లా అధికారుల విజ్ఞప్తి

(స్వకీయ విశేషము)

విశాఖపట్టణము ఏప్రియల్ 8 కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖా, వ్యవసాయ శాఖా ఉపమంత్రి శ్రీ తెంపలికంటి తిరుమలరావు గారి అధ్యక్షతను నిన్న విశాఖపట్టణం, శ్రీకాకుళం ఆహారసంఘముల సమావేశము జరిగింది

ఇకా ఫార్వర్డ్ కేమనింగ్ తీసివేసినప్పటి నుంచీ ఇదివరకు రూరల్ కేమనింగు అమలు జరిపిన ప్రదేశములలో—బియ్యంధరలు అమితంగా పెరిగిపోయినవనియూ, వీధి ప్రజలు చాలా కష్టాలపాలు అవుతున్నారనియు, అధికారులను కలుసుకొని ప్రజలు తమ కష్టాలు చెప్పుకుంటున్నారనియూ -జిల్లా అధికారులు మంత్రిగారికి మనవిచేశారు

వర్షపట్నం, భీమిలి, విజయనగరం యలమంచిలి తాలూకాలలో మరీ క్లిష్టపరిస్థితులు యేర్పడినవనివిశాఖజిల్లా కలెక్టరు శ్రీ వి శేరావుగారు చెప్పారు తూధరలు తగిపోవుటకు విశాఖజిల్లాలో 800చౌకధాన్యంకొనుగోలులు, శ్రీకాకుళం జిల్లాలో 500 దుకాణములు పెడితే ధరలు కొంతవరకు తగ్గవచ్చునని సభవారు అభిప్రాయపడ్డారు

ఇంతకూ ప్రభుత్వము కంట్రోలరదు గ్రామీణప్రాంతములలో అమలుజరిపే పథకము నిరుపయోగమైనదని మేము దృఢపరచుకొనవచ్చునా అని ఆంధ్రపత్రిక విశేషరిప్రశ్నించగా మీఇష్టమువచ్చిన అభిప్రాయములు మీరు పడవచ్చును అన్నారు

శ్రీకాకుళంజిల్లా కలెక్టరుగారు వారి జిల్లాలో కేవలపద్ధతి సమంజసముగా పని చేయుటలేదని చెప్పారు

యస్ జి రంగాగారు ధాన్యంధర పెంచాలంటున్నారు రంగాగారి ఎలహామీమీద ధాన్యంధర పెంచితే ప్రతిఒక్క వస్తువుధరా దేశంలో పెరిగిపోతుంది రంగాగారి నిజాదంలో అర్థంలేదు అని తిరుమలరావుగారు అన్నారు

పాలకొల్లు వాస్తవ్యునికి 6 మాసముల ఖైదు

నరసాపురం ఏప్రిల్ 2 పాలకొల్లు కాపురస్తులు బంగారు పోతవాద్రిరావు పోతేశ్వరరావుగార్లపైన నరసాపురం తహశీలుదారుగారు ఆహారధాన్యం కంట్రోలు ఆర్డరుక్రింద యిచ్చిన లైసెన్సుప్రకారం జమాఖర్చు లెఖ్ఖలు సరిగా నుంచలేదని జాయింటు మేజస్ట్రేటుగారివద్ద కేసు దాఖలు చేసినారు మేజస్ట్రేటుగారు పోతేశ్వరరావు మీద కేసు కొట్టివేసి లైసెన్సుదారునికి ఆరు మాసములు విడిఖైదున్న లైసెన్సులేని గిడ్డంగులలో ధాన్యం నిల్వయుంచినందుకు రు 200 అ జరిమానాయున్ను విధించినారు

ఇనుపడోచలు బ్లాక్ మార్కెట్‌లో అమ్మినందుకు 300/-లు జరిమానా

నరసాపురం, ఏప్రిల్ 2 ఇనుపడోచలు బ్లాక్ మార్కెటులో అమ్మెనను నేరముపై ఎమ్ సోమయాజులు అనువానికి నరసాపురజాయింటు మేజస్ట్రేటు రు 300 అ జరిమానా విధించినారు

కాకినాడలో ఇండ్లవన్ను హెచ్చింపు

పౌరుల నిరసన

కాకినాడ ఏప్రిల్ 2 పన్ను హెచ్చించు వారల సంఘం తరపున శ్రీరామసమాజంలో బులను శ్రీరామమూర్తిగారి అధ్యక్షతక్రింద ఒక పౌరసభ, చేటుపేయర్సుసంఘం యాజమాన్యమున యర్రమిల్లి సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద బంగారు వారి వీధిలో మరియొక పౌరసభ నిన్న సాయంకాలం జరిగినవి ఈపురపాలక సంఘం వారు ఇండ్లపన్నులు హెచ్చించందుకుతీవ్రనిరసన తెలియజేయుచు ఈసభలలో తీర్మానములుచేసిరి

ఏలూరులో హరిజన దినోత్సవము

ఏలూరు, మార్చి 31 పశ్చిమ గోదావరి జిల్లా అభ్యుదయ శాఖాధికారి కృపాపవరం గారి నాయకత్వమున నిన్న నిన్నట హరిజన దినోత్సవము జరిగినది సభకు జిల్లా కలెక్టరు గ్విన్ గారు అధ్యక్షత వహించిరి వక్కాచినవెంకయ్యగారు ప్రసంగించుచూ ఏ హరిజనులకైన సవర్ణులు అన్ని దేవాలయములు తెరచిరో అట్టి హరిజనులే నేడు అమ్మవారి ఊరేగింపును తమ వాడుగుండా పోరాదని వాదింప బూనుటను నిరసించిరి హరిజనులకు ఇండ్లస్థలములు స్వాధీన పరచుటలో ఈ జిల్లాప్రథమ స్థానము పొందినదని అధ్యక్షుడు చెప్పెను సో లింగయ్య, రా గంగయ్య కా రామమూర్తి ఎం కోటయ్యనాయుడు గార్లు ఉపన్యసించిరి

దొంగమగ్గాలు

ప్రభుత్వమునకు తూర్పు గోదావరి చేనేత కాంగ్రెస్‌వారి సూచన

మద్రాసు ఏప్రిల్ 2 తూర్పు గోదావరి జిల్లా జాతీయ చేనేత కాంగ్రెసు కార్యదర్శి పుచ్చల చిన్నయ్యగారు పరిశ్రమల మంత్రి పెరుమాళ్‌స్వామి రెడ్డిగారిని కలుసుకొని దొంగమగములు నూలు వ్యాపారములో అవినీతిని తొలగించుటకు దిగువ పద్ధతిని సూచించి ముందు దీనిని తమ జిల్లాలో అమలు జరిపి ఫలితములను పరిశీలించమని వేడిరి

చేనేత సహకార సంఘముల డైరెక్టర్లలో అన్ని వరములకు చెందిన చేనేత వారికి ప్రాతినిధ్య ముండవలెను ప్రతి చేనేత కార్మికుని సహకార సంఘములో సభ్యుడుగా చేర్చించి, ఒక్కొక్క సాగతయారుకు కావలసిన కాలనిర్ణయము సానిక సంఘము నిర్ణయించి, అందుకు వలసిన నూలు మొత్తమును సరఫరా చేయవలెను నిర్ణీత కాలములో సంతృప్తికరమైన కారణములు లేక సాగతయారు చేయని వారికి అప్పటి నుండి మరి నూలు యీయరాదు కేవలేత కార్మికులలో ఏర్పడిన సంఘము ఎప్పటికప్పుడు పరిస్థితులను అదుపు చేయుచుండ వలెను ప్రతిజిల్లాకు కలెక్టరు, సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రారు కలిసి 7 మంది చేనేత ప్రతినిధులతో ఏర్పడిన జిల్లా చేనేత సంఘములుండి ఇటు చేనేతవారికి అటు ప్రభుత్వోద్యోగులకు సలహాలనీయవచ్చును చేతిన నిర్ణయ సంఘము లేర్పడవలెను ఈ సంఘము జిల్లా సంఘముల వారి ఆమోదముతో తమనిర్ణయములను అమలు జరుపవచ్చును విదేశీనూలు మాయవట్టు నూలు కూడా సహకార సంఘము అప్పుయీయవచ్చును ఈ నూలవలను విన్న మంత్రిగారు వీటిని ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే కాక కృష్ణా గుంటూరు జిల్లాలో కూడా అమలు జరిపించుటకు ఆలోచనలు జరుగుచున్నవని తెలిపిరి

గుంటూరుకలెక్టరుప్రకటనపై విమర్శ

చీరాల, మార్చి 31 గుంటూరుజిల్లాలో చేనేతపారిశ్రామికులకు ప్రభుత్వము చేయుచున్న సహాయమును వివరించుచూ జిల్లాకలెక్టరు అరుళదాసుగారుచేసిన పత్రికాప్రకటనపై అక్కడ కోటయ్యగారిట్లు తెలియజేయుచున్నారు

"సేలం వగైరాదక్షిణాది జిల్లాలయందు నూలుకార్డుపరు రు 2 8-0 ల చొప్పువనిరుద్యోగభృతి పంచబడగా యీ జిల్లాలో రెండు మూడు నూలుకార్డులకలిగి 7, 8 మందినున్నులుగల కుటుంబమునకు వారమునకు రు 2-8 0 ల నిరుద్యోగభృతి పంచబడింది అదులోనూ గత డిశెంబరునుండి ఖబరిఅఖరు లోగా మొత్తము 30 పౌనులనూలుముట్టిన వారికి నిరుద్యోగభృతి యీయలేదు చేనేత పారిశ్రామికుల హాహాకారార్తము వినులైన విరళములు మూలముగా పంచివయ్యము కూడా అన్ని శ్రీదాలలోనూ యిచ్చివుండలేదు లక్షు ఏబదివేలమంది పారిశ్రామికులున్న ఈ జిల్లాలో బహుకొద్దిమందికి నంబూరు చెక్ స్పయిన్నింగ్ మిల్లులో పనిచూపించినంత మాత్రమున చేనేతపారిశ్రామికుల నిరుద్యోగసమస్య తీరలేదు

కలెక్టరుగారు మార్చివెలకోటా సంఖ్యను వివరించిరేకాని పంచబడిన చేళ్ళసంఖ్యను ప్రకటించరైరి చేనేతవారికి కావలసిన నూలుసప్లయి చేయుటకు తక్షణచర్యలు తీసుకోవాలి

గూడూరు మునిసిపాలిటీ

ప్రారంభోత్సవం

గూడూరు, ఏప్రిల్ 2 నేటినుండి ఈ పూరు మునిసిపాలిటీ అయినది మునిసిపాలిటీ ప్రారంభోత్సవము స్థానిక సబ్‌కలెక్టరు కౌర్తిశయన్‌గారి అధ్యక్షతను జరిగినది సభకు పంచాయతీబోర్డు అధ్యక్షుడు వై లక్ష్మీనారాయణరెడ్డి జిల్లా బోర్డు ఉపాధ్యక్షుడు కే మారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు మునిసిపల్ చైర్మన్ అవం చెంచు సుబ్బారెడ్డిగార్లు తదితర ప్రముఖులు హాజరైరి ఎ సి రెడ్డిగారు ప్రసంగించుచూ మునిసిపాలిటీలు పేదలకు లాభదాయకమనియు, కాగ్యవంతులకు నష్టదాయకమనియు చెప్పిరి పంచాయతీబోర్డు సభ్యుడు కసుపులేటి సుబ్బయ్య నాయుడుగారి 75 ఏండ్లు ఈ గ్రామ చరిత్రను వివరించిరి కసిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి టి పి బాధర్సుగార్లు గ్రామములోనున్న నీటిఎద్దడి ఇతర అసౌకర్యములను గూర్చి వుపన్యసించిరి నేటి సమావేశము పంచాయతీబోర్డు స్వర్ణోత్సవము తూతన మునిసిపాలిటీ ప్రారంభోద్యమము పూర్వపు గ్రామసేవకుల సంస్మరణముల కుద్దేశించినదని అధ్యక్షుడు పలికిరి గ్రంథాలయమునకు ప్రారంభోత్సవము జరిపించుచూ ఎ సి రెడ్డిగారు ఇంతవరకు ఎగ్జిక్యూటివ్ అఫీసరుగానున్న బాలయ్య నాయుడుగారి సేవను ప్రసంగించిరి పట్టణ పరిహద్దుల పెంపకము, దురాక్రమణల నిరోధము, నీటి కొళాయిల అభివృద్ధి మొదలగునవి అత్యావశ్యక విషయములను గూర్చి ప్రసంగించిరి

మందుగుండు సామాను పోలీసుల స్వాధీనం

కనిగిరి ఏప్రిల్ 1 మార్చి 26 వ తేది కనిగిరి పోలీసువారు "తురకపల్లి గ్రామమునకుపోయి పరిశోధించుచుండగా పరారిలో నున్న కమ్యూనిస్టులు దాచిపెట్టిన తుపాకీమందు గొడ్డళ్ళు బరిసెలు, కాకియానిఫారములు దూదివత్తులు, కమ్యూనిస్టుల పుస్తకములును దొరికినవి వాటిని కనిగిరికి తీసుకొనివచ్చి, ఇంకొదర్యాప్తు చేయుచున్నారు

రేడియో

ఏప్రిల్ 7 శనివారం

విజయవాడ

ఉ 6 45 వేదార్యయనము 7 తెలుగువార్తలు 7-15 (బ) వరకు 7-30 దాసిపర్తి పిల్లిహరి బాడవ్వర 8 అంగమువ వా 8 15 గీతవళి బాలగీతాలు చిత్రపు సత్యాదేవి చిత్రపు కామేశ్వరి 8 30 రసాపుమాటి సమ్మేళనము విశ్వేశ్వర సత్యనారాయణ నవల హరిదాగమూపణం సంగీత కొత్తారామమోహనశాస్త్రి చిత్రలేఖనము పాపం వరసి హారావు నటన. పాలగుమ్మి పద్మరాజు కథానిక కాటూరి వెంకటేశ్వరరావు విమర్శ కోలాచెన్ను రామకోటేశ్వరరావు పత్రిక పి పాడకీయము తుమ్మల ఎత్తరామమూర్తి చౌదరి కవిత కథాకథనము శ్రీ వెంకట పార్వతీశ్వర కవులు

మ 1 చిత్రగీతి (రి) నటక్ కామా ప్రముఖావార్తాలు దింగీ దోలివయ్యా దర్ బండిహాన్ తక్ మూరదాన్ 1 30 అ గమువ వా 1 40 గానమువ(బ) జ ఎస్ వా సుబ్రహ్మణ్య 1 50 తెలుగువార్తలు 2 ఉగాది కొమ్మరిలి విద్యాహాల ఏదిన కామేశ్వరరావు ఉగాది ఉపాయనము బాలక తెలుగుకలి హరికథ కబీర పోగు వ దాంగ్రకథనము 4 జ కాపాడి నవలంకోర్ బ్ర దగానము మాతన విరయాలు బాలక ఉగాది వర్ష వత్సరము కా దసవరి కనకా బి మంగళహారతి గుడి పూడి ఇ దుమతి దేవి

5-30 రి శ్యామల జ కె వరోజని 6 అంగమువ వా 6 10 హి దీలో వా 6-20 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 30 గ్రామము కార్యక్రమం ఉగాది సంబర 7 తెలుగువార్తలు 7 15 రావు బాలసరస్వతి దేవి ఆర్కెస్ట్రా హా 7 30 పర్యటన బాలక కవన పద గేయాలు కూర్చు సమర్పణ వంతాన్నులు ఆదినారాయణశాస్త్రి పాలనవాడు మలాది అప్పుపూర ఎస్ రేమక ఎస్ ఎస్ రాజరత్నం ఎ పి నరసరాజు మాదవపెది రామస్వామి 8 ద్వార వెంకటస్వామి నాయుడు వయోలిన్ కో క వెంకటరాజు మృదంగ 8 30 ఎస్ పి శాకపాణి 9 అంగమువ వా 9-15 మద్రాసువరి 9-30 (బ) వరి 10 మ గళంవరిబాల మురళకృష్ణ 10 30 ముగి పు

మ్ద్రా సు (ఎ)

ఉ 7 స్వాగతము 7-30 విజయవాడవరి 8 అ గ మువ వా 8-15 విజయవాడవరి

మ 1 మహిళామ దలి బృ దగానము నాకర్తవ్యము పవ్వి పశేయుటయే ప్రవంగం జ కనక వారివెల్ వాద్యము ఉగాది రూపకము 1 30 అంగమువ వా 1 40 హి దీలో వా 1 50 పిలిం సంగీత (బ) 2+10 (ఇ) వరి 2 15 పింజమూరి వరదరాజయ్యగార్ 4 (బ) వరి

సా 5 30 ఐ పి జ పిరాదేవి పిల్ల 6 అంగమువ వా 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 15 పిలిమ సంగీత (బ) 6 30 ఎస్ పి కృష్ణమూర్తి 7 కొత్తపిలిమసంగీత (బ) 7 30 తమిళమువ ప్రవ గ 7 45 (బ) వరి 8 30 పి ఎల్ నవ తకమూరి 9 అ గమువ వా 9-15 గ్రామ పరిపాలనలో మాతన కక్షపార జ మ ప్రతి చంద్రమోకిగారి అ గ్రప్రసంగం 9-30 (బ) వరి 10 పాశ్చాత్య గీత (బ)10 30 ముగి పు

మ్ద్రా సు (బి)

ఉ 7 తెలుగువ వా 7 15 జరవ వా గ కళవణము 7 30 ఉగాది బాలవ దం విద్యాహాల శ్యామల కామేశ్వర 8 (ఎ) వరి

మ 1 గీతమాలిక (బ) 1 30 (ఎ) వరి 1 40 ఫిలి వ గీత (బ) అప్పాదేశ్ కకరేజ కమలకి పూర్ 1 50 తెలుగువ వా 2 పేజువు విలయ విద్యాంచుడు 2-15 పి ం కార్యక్రమం తమిళమువ 4 పి ం కార్యక్రమ అంగ్లమువ వా 4-30 పాశ్చాత్య వ గీత (బ)

సా 5 30 (ఎ) వరి 6 30 గ్రామమం కార్యక్రమ ఉగాది వంబర 7 తెలుగువ వా 7 15 అర్ వా వరవ్యతీదేవి ఆర్కెస్ట్రా వరా 7 30 ఉగాది ప్రవంగం అపాపకవి శ్రీపాద కృష్ణమూర్తి 7 45 విజయవాడ వరి 8-30 (ఎ) వరి 9-30 రాజమహేంద్రవరం సంగీత రూపకము కవన కదకులు రాజాలేశాపెంకట్రాది అప్పారాయని గార్ వ గీత దర్శకత్వము శ్రీపెసర్ పి సాంబమూర్తి వటినవ బృందము పింజమూరిపీత అవ మాయాగిరి మారవపెది వత నారాయణ 10 శాస్త్రియ సంగీతం (బ) ఎస్ పి వసంతకోకి ం ఎం ఎస్ మ్బ్ష్ కి ది కె వలమ్మాళ్ 10 30 ముగి పు

హైద్రాబాద్

ఉ 7 తెలుగువ వా 7 15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 కె వవదికం రాజాజీ పిలిగాత్రము 7-50 కె శాజ కీర్తి 8 అంగమువ వా 8-15 దాద్రా గీత మహమ్మద్ వజీర్ 8-25 వయోలిన్ పి ఎ పొహెన్కార్ 8 40 గీత వ కాంతారం 8 50 ఎ ఐ అర్ ఆర్కెస్ట్రా విశ్వాహాల గేనుదేవ్

మ 12 30 పిల్లిగానే (బ)1 0 వరా(బ)రాగమాలిక (బ)1 30 అంగమువ వా 1 40 ఆంధ్ర సమ్మేళనము 1 50 తెలుగువ వా

సా 5-30 కన్నడమువ కార్యక్రమం 6 అంగమువ వా 6 10 సాంఘిక ప్రకటనలు 6 20 ఎ ఎస్ గోపాల్ 6-30 గ్రామసమాచారాలు ఉగాది వేదుకలుగోపినాథ 7 తెలుగువ వా 7 15 గ్రామసమ సత్యహరిశ్చంద్ర పిరినాటకము విశేషాలు మార్కెట్ వరలు వాతావరణము 8 15 ఉర్దూలో ప్రవంగం 8 30 మజలిస్ మహమ్మద్ వజీర్ 8 40 వయోలిన్ పి ఎ పొహెన్కార్ 8 50 మజర్ గీత కారంజన్ 9 అంగమువ వా 9 15 హిందీలో వా 9 30 అజపిపవ డ్ కారంగ్ అర్ జయపాలరావు రోషన్ ఆలీ 10-15 ముగి పు

మదరాసు ధరలు

మదరాసు ఏప్రిల్ 5

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1 కి ఎద్దుదుబొమ్మ పేల్చుబాట్సుతోవరా రు 79 4 0 పెట్లా బంగారు తులం 116 8 0 మూసి బంగారు 115 4 0 పిసువెండి తులం 100 కి (రెడి) 200 0 0 కె కిలో 1 4 2 0 3

పేరుశనగ (531 కా 1 కి ఎక్సుతోస్తా గిడగుడు పెడికి పేల్చుబాట్సుతో వరా) కొనదగిన కోరమా దర్ రు 218 8 0 221 0 0 కేవల్ రు 217-0-0

తేయాకుగనూకె ఎక్సుపెర్ బిలో 3% యస్ యస్ ఎ (550 కా) రు 448 449 పె కాయ మూకె (37½ కాసుల గ రబ్బా) ఒకటికి క్విలాకా రు 40 0 9

పంచదార

కాకి (2 అ దరు) రు 100 6 0

న్యూయార్కు దూది

న్యూయార్కు ఏప్రిల్ 4

మే 45 39/40 జూలై 44 30/44 34 అక్టోబర్ 39 32/39 35 డిసెంబర్ 38 65/38 67 మార్చి 38 45/38 45 మే 38 23/38 25 జూలై 37 83 బా

మిడ్ గు హోజరు 46 06

అక్షరాలు (గరిష్టధర) 40 05

(కనిష్టధర) 39 13

అక్టోబర్ వాయిదా ధరలు

నేటి ప్రారంభం కె 40 02

నిన్న 40 48

ఆ ముగింపు కె 39 32

నిన్న 40 12

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి ఏప్రిల్ 5 నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్‌లో ధరలు తారతమ్యంగా ఉన్నవి వాయిదావెండి 197-15 0, రెడీవెండి 198 1-0; వాయిదా బంగారం 115 2 0, రెడీ బంగారం 115 2-0, పావరిన్ 78 2 0

నేటి ప్రారంభధరలు 196 15-0, 197 1 0, 114-15 0; 114-15-0; 78-2-0

గన్నవరం తాలూకాలో అకాలవర్షం

పిడుగుపాటుచే ఒకని మరణం

కృష్ణాపురం, ఏప్రిల్ 2 గన్నవరం తాలూకా కృష్ణాపురం చోరగుడి పెనుమట్స కూటేరు అయిలూరు పడిసర ప్రాంతములలో నిన్న మధ్యాహ్నం 2 దుక్కులవర్షం పడినది పెనుమట్స హరిజనవాడలో ఒకయింటి గోడమీద పిడుగుపడినది వివిధమైన సప్తము కలిగియుండలేదు కాని, అయిలూరు గ్రామప్రాంతమగవాల కృష్ణలంకలో జొన్నగూటిమీద పిడుగుపడి గూటి ప్రక్క నేవున్న మనిషి చటనే మరణించెను ఈ అకాలవర్షంవలన కొంతమంది రైతులకు పసుపు కర్రలులలో వున్నందున నష్టము సంభవించినది చెరుకు పైరులకు నీళ్లకొలత తీరనదవచ్చును

నర్సారావుపేటలో గాలివాన

నర్సారావుపేట, ఏప్రిల్ 2 కడచిన శుక్రవారం రాత్రి 7 గంటలకు సుమారు 30 నిమిషములపాటు బ్రహ్మాండమైన గాలితో గూడిన వర్షమువచ్చినది దీని ఫలితముగా ఇచ్చట టెలిగ్రాపు టెలిఫోను తీగలు తెగుట, కొన్ని చెట్లు, రేకుషెడ్లు పూరియిండ్లు పడిపోయినవి

బరంపురానికి ప్రకాశంగారి రాక

బరంపురం, ఏప్రిల్ 2. టంగుటూరి ప్రకాశంపంతులుగారు కడప రామసుబ్బమ్మ, శంకరరెడ్డి కొమ్మారెడ్డి సూర్యనారాయణ గొతులచ్చన్నగార్లతో గత 31న ఇచ్చటికి వచ్చిరి ఇమ్మిడిపెట్టి రామమూర్తిగారి అగ్రతనము జరిగిన బహిరంగ సభలో రామసుబ్బమ్మగారు ఆంధ్రరాష్ట్రి కాంగ్రెసు వ్యవహారములు హీనస్థితి యందున్నవనిరి శంకరరెడ్డి, కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లు కూడా ఉపన్యసించిరి ప్రకాశంగారు తమ ప్రసంగములో ఈ నాడు ఆంధ్ర దేశమునందు డెమొక్రాటిక్ ఫ్రంటుకు విపరీతమైన బలకుబడి ఏర్పడినదనిరి ముద్రాసు, గంజాం కోరాపుట్టీ, తెలంగాణాలు లేని, ఆంధ్ర రాష్ట్రమును తామెన్నటికీ అంగీకరించబోమనిరి రంగాగారికే ఓటు నీయమని చెప్పుచూ, తమకు రంగాగారితో అభిప్రాయ భేదములు లేకపోలేదనియు అని అట్లుండుట తప్పనిసరి అనియు చెప్పిరి ఇమ్మిడిపెట్టి రామమూర్తిగారు ప్రకాశం గారికిని, వారి బృందమువకు విందు చేసిరి తదనంతరము ఈ బృందమువారు స్థానిక ఆంధ్ర విజ్ఞాన సమితిని సందర్శించిరి

శ్రీకాకుళానికి ప్రకాశంగారి రాక

ప్రకాశం పంతులుగారు తమ బృందంతో ఈ జిల్లాలో పర్యటించి నిన్న నిచ్చటికి వచ్చిరి ఆ సందర్భములో ఏర్పాటైన బహిరంగసభలో కప్పగంతుల సుబ్బారావు కోమ్మారెడ్డి సూర్యనారాయణ, రామసుబ్బమ్మగార్లు ప్రసంగించిరి ప్రకాశంగారు తమ ఉపన్యాసములో ఆంధ్ర రాష్ట్రము యింతవరకు రాకు దుటకు కారణము ఆంధ్ర నాయకుల లోని అనైక్యతయే నని

మద్యనిషేధచట్ట ఉల్లంఘనకు శిక్షలు

నూజివీడు ఏప్రిల్ 3 స్థానిక మద్యనిషేధ సబ్సిస్పెక్టరు ఎ శ్రీనివాసులుగారు గత 14 వ తేదీన గొల్లపల్లిలో దాడిచేసి 44 గాలనుల సారాయి తూటతోసహా అరెస్టు చేసిన 3 గురు నేరస్థులకు స్థానిక సబు మాజిస్ట్రేటు ఆర్ వెంకటప్పయ్య పంతులుగారు తలా 3 మాసములు కఠిన కారాగార శిక్షను విధించిరి లోపూడి గ్రామములో మద్యనిషేధచట్ట ఉల్లంఘన నేరంక్రింద అరెస్టు చేయబడిన 11 మంది నేరస్థులకు స్థానిక సబు మేజిస్ట్రేటు ఆర్ వెంకటప్పయ్య మొత్తము రు 1400/ లు జరిమానా విధించిరి

గత అక్టోబరు మాసములో, 24 ద్రాసులు సారాయిని రవాణా చేయుచున్నారనే నేరముక్రింద, స్థానిక ప్రొహిబిషన్ సబ్సిస్పెక్టరు ఎ శ్రీనివాసులుగారిచే అరెస్టు చేయబడిన పోలగాని శేషయ్యకు అనుపతనికి రు 100 అన్నూ, బోల్లా నారాయణ అనుపతనికి రు 80 అన్నూ, సబు మేజిస్ట్రేటు ఆర్ వెంకటప్పయ్య పంతులుగారు జరిమానాలు విధించిరి

సినిమా

నేడే దీనిపై పెట్టుబడి పెట్టండి

ఆనంద్

డి-లక్స్ వాన్-కెపాసిటేటర్ ఎ సి ఫాన్

యావజ్జీవం పనిచేయు ఈ పంకా సంపూర్ణంగా ఎలెక్ట్రికల్ షీట్ స్టాంపింగ్‌తో నిర్దుష్టంగా తయారై, రెండు విధాలుగా తొడుపుకోవీలు గలది.

అతి తక్కువ వాట్ విద్యుత్ వినియోగంవలన కరెంటు ఖర్చు తగ్గుతుంది ఇదివరకటిగాలి పర్యవేక్షణకు వేళ ఖర్చు ఉండదవచ్చు చిక్కులేకు దా పనిచేయు అత్యుత్తమమైన పంకా కావలసినచో ఆనంద్ నే ముఖ్యంగా కోరండి.

ఆర్డర్ ఇస్తే 110 వోల్ట్ మోడర్స్‌కూడా తయారు చేస్తాము

కాస్సెల్స్ పేటెంటెడ్ ఫ్యాన్లు

మూన్‌పెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ ఏజెంట్లు: క